# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

శనివారం 26, సెప్టెంబర్ 2026 | 16 పేజీలు




## గోదావరి వరద పరిస్థితిపై అప్రమత్తంగా ఉండాలి

**క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉండాలి : కలెక్టర్ అంకిత్**

కొత్తగూడెం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

జిల్లాలో వర్షాలు, గోదావరి వరద పరిస్థితిపై జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం సంబంధిత శాఖల అధికారులు, తహసీల్దార్లతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వర్షపాతం, గోదావరి నీటిమట్టం, రహదారులు, వంతెనలు, పాఠశాలలు, పంటలు, ఇళ్ల నష్టంపై మండలాల వారీగా వివరాలు

16వ పేజీలో...





# సీతా రామ పనులకు.. మళ్లీ కదలిక

**సత్తుపల్లి ట్రంక్ కెనాల్‌పై ఫోకస్..**

**గడువులు ఖరారు**

**అక్టోబర్‌లో 9,10 ప్యాకేజీలు.. మే 2027లో 11,12 పూర్తి లక్ష్యం**

**జూలూరుపాడు టన్నెల్‌కు భూసేకరణ**

**అడ్డంకులు తొలగించాలని తుమ్మల డిమాండ్**



2వ పేజీలో...

కొత్తగూడెం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: సీతారామ ఎత్తిపోతల పథకంలో కీలకమైన పనులకు మళ్లీ వేగం పెంచే దిశగా అడుగులు పడుతున్నాయి. సత్తుపల్లి ట్రంక్ కెనాల్ పెండింగ్ పనులు, జూలూరుపాడు టన్నెల్, అశ్వారావుపేట డిస్ట్రిబ్యూటరీలపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో చర్చించారు. సత్తుపల్లి ట్రంక్ కెనాల్‌లోని 9, 10 ప్యాకేజీలను అక్టోబర్ 2026 చివరి నాటికి పూర్తి చేసి బేతుపల్లి రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేయాలని, 11, 12 ప్యాకేజీలను మే 2027 నాటికి పూర్తి చేయాలని కోరారు. పెండింగ్ బిల్లుల చెల్లింపులకు ప్రాధాన్యం ఇస్తామని

# విద్యానగర్‌లో 'నా రూటే సపరేట్'..!

**కోర్ట్ ఆదేశాలైన... జిల్లా అధికారి అయినా డోంట్ కేర్...**

**కోర్టు స్టేటస్‌కో ఉన్నా పనులు యథేచ్ఛగా?**

**రాత్రింబవళ్లు జోరుగా నిర్మాణ పనులు..**

**అధికారుల నోటీసులు బేఖాతర్.. చర్యలు మాత్రం శూన్యం!**

**'మా పరిధిలో ఏం చేయగలరో అంతే చేశాం' అంటున్న అధికారులు..**

**1/70 పరిధిలో భారీ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం**

కొత్తగూడెం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న విద్యానగర్ కాలనీలో అక్రమ నిర్మాణాల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఖమ్మం-కొత్తగూడెం ప్రధాన రహదారికి సమీపంలోని విద్యానగర్ పంచాయతీ పరిధిలో నిబంధనలకు




# నకిలీ సెజ్‌తో రూ.5.68 కోట్ల జిఎస్టీ ఎగవేత!

**పాల్వంచలో శ్రీ తిరుమల సర్వీసెస్‌పై సిజిఎస్టీ దాడులు.. యజమాని అరెస్ట్**

**రూ.30 కోట్ల పన్ను విధించదగిన సరఫరాల్లో అక్రమాలు గుర్తింపు..**

**నకిలీ 'లెటర్ ఆఫ్ అప్రూవల్'తో మోసం**

**14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి తరలింపు**




16వ పేజీలో...



16వ పేజీలో...

# తాలిపేరుగా భారీగా వరద

# సీతారామ పనులకు మళ్లీ కదలిక!

## మొదటి పేజీ తరువాయి..

ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు.

**2,500 ఎకరాల భూమికి ముప్పు లేకుండా..**

అశ్వారావుపేట డిస్ట్రిబ్యూటరీ ప్యాకేజీలు-7, 8ను ఓపెన్ కెనాల్ విధానంలో చేపడితే సుమారు 2,500 ఎకరాల భూసేకరణ అవసరం అయ్యే అవకాశం ఉందని తుమ్మల తెలిపారు. ఆయిల్‌పామ్, ఇతర వాణిజ్య పంటల సాగు విస్తరించిన నేపథ్యంలో రైతుల భూములకు నష్టం తగ్గించేలా పైప్‌లైన్ ఇరిగేషన్ విధానాన్ని పరిశీలించాలని కోరారు. దీనిపై ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధికారులకు సూచనలు చేశారు.

**జూలూరుపాడు టన్నెల్‌కు మోక్షమెప్పుడు?**

జూలూరుపాడు మండలం పాపకొల్లు పరిధిలో సుమారు 155 ఎకరాల భూసేకరణ సమస్యను పరిష్కరించి టన్నెల్ పనులను వెంటనే ప్రారంభిం చాలని తుమ్మల కోరారు. అవసరమైన యంత్రాలు, సిబ్బందిని సమీకరించి పనులు వేగవంతం చేయాలని సూచించారు. పనుల పురోగతిని పరిశీలించేందుకు వారంలోపు జూలూరుపాడు ప్రాంతాన్ని సందర్శిం చనున్నట్లు తెలిపారు.

**సోలార్ విద్యుత్‌పై దృష్టి**

ఎస్ఆర్ఎల్ఐపి కాలువల పరిధిలోని భూములను వినియోగించుకుని సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసి, పంప్‌హౌస్‌లకు విద్యుత్ సరఫరా చేసే అవకాశాలను పరిశీలించాలని తుమ్మల సూచించారు. దీనివల్ల ప్రాజెక్టు విద్యుత్ వ్యయా న్ని తగ్గించే అవకాశాలను పరిశీ లించనున్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీటి విస్తరణే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తుమ్మల తెలిపారు.

# గోదావరి వరద పరిస్థితిపై అప్రమత్తంగా ఉండాలి

## మొదటి పేజీ తరువాయి..

తెలుసుకున్నారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాణహిత నుంచి సుమారు లక్ష క్యూసెక్కుల ప్రవాహం వస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల ప్రకారం నీటిమట్టం 25 నుంచి 30 అడుగుల వరకు పెరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమాల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు, బారికేడింగ్, సిబ్బంది విధులను పర్యవేక్షించాలని ఆదేశిం చారు. జిల్లాలోని పాత వంతెనలు, కల్వర్టులు, రహదారులను పరిశీలించి ప్రమాదకర ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ములకలపల్లి వద్ద దెబ్బతిన్న వంతెనపై రాకపోకలను నిలిపివేసి ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. దెబ్బతిన్న బ్రిడ్జి పనికి మరమ్మతుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలను వినియోగించకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్ సూచించారు. తాగునీరు, మధ్యాహ్న భోజనం కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం వర్షాలతో పంటలకు ఎలాంటి నష్టం లేదని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. క్షేత్రస్థాయిలో పంట లు, ఇళ్ల నష్టం తదితర పరిస్థితులను పరిశీలించి నష్టం ఉంటే వెంటనే నివేదించాలని కలెక్టర్ సూచించారు. అధికారులు హెడ్‌క్వా ర్టర్లలో అందుబాటులో ఉండాలని, అత్యవసర పరిస్థి తుల్లో తక్షణమే స్పందించాలని కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. అన్ని శాఖలు సమన్వ యంతో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

# "తిలా పాపం తలా పిరికెడు"

**నక్కకు నక్కే తోడు**

**హాట్ టాపిక్ గా మారిన బొల్లం రాములు సమస్య..**

**కంటికి కానరాని 'చందమామ'..**

**'హరి ఓం హర' దళారి లీలలు!**

**లక్షల్లో సెటిల్‌మెంట్లు..**

**మనిషి బతికుండగానే డెత్ సర్టిఫికెట్లు**

**దళారీ మూఠకు అధికార పార్టీ నాయకుడి అండదండల పై గుసగుసలు**

**అధికారుల 'కాసుల' కక్కుర్తిపై జనం ఆగ్రహం!**

ఇల్లందు, ప్రభాతవార్త:

మనిషి కళ్లముందే తిరుగుతున్నాడు.. బంధువులను పలకరిస్తున్నాడు.. కానీ మున్సి పల్, రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లోని కాగితాల్లో మాత్రం అతను శవమైపోయాడు! అక్రమార్కుల అన్యాయానికి, దళారుల దగాకోరుతనానికి నిలు వెత్తు నిదర్శనమిది. కష్టపడి సంపాదిం చుకున్న ఆస్తిపై కన్నేసిన ఓ ఇద్దరు దళారులు.. బతికున్న మనిషినే కాగితాల్లో చంపేసి, నకిలీ డెత్ సర్టిఫి కెట్లు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు సృష్టించి కోట్లాది విలువైన భూమిని కాజేసిన ఉదంతం ఇల్లందు పట్టణంలో తీవ్ర కలకలం రేపుతోంది..

**చందమామ.. హరి ఓం హర దళారి లీలలు!**

పట్టణ ప్రజల నోళ్లలో నలుగుతున్న ఆ ఇద్దరు దళారుల లీలలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుంటే స్థానికులు ముక్కున వేలేసుకుంటున్నారు. విక్రమార్కుడు సినిమాలో అత్తిలి సత్తి, దువ్వాడ




పాత్రలను మించిపోయిన వీరు.. పట్టణంలో అమాయకులను, చదువురాని వారిని టార్గెట్ చేస్తూ నయా దందాను నడిపిస్తున్నారు. వేరే జిల్లాల పేరిట దొంగ డెత్ సర్టిఫికెట్లు తయారు చేయించడం, లేని లీగల్ వారసులను సృష్టించి బాధితుడు బొల్లం రాములుకు సంబంధించిన విలువైన ఆస్తిని దోచేయడంలో ఈ 'హరిశ్చంద్రులు' పోషించిన పాత్ర అంతా ఇంతా కాదు. వీళ్ల తమ విలాసవంతమైన జీవితం గడపడం కోసం ఎంతటి నీచానికైనా ఒడిగడతారని పట్టణంలో విపరీతమైన చర్చ నడుస్తోంది. ఇప్పుడు వెలుగులోకి వచ్చింది కేవలం ఒక్కటి మాత్రమేనని, వెలుగు చూడని ఇలాంటి ఘాతుకాలు, సెటిల్‌మెంట్లు ఇంకెన్నో ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు.

**అధికారుల లోపకారీ సహకారం.. కనకవర్షంలో ఓ మున్సిపల్ అధికారి, సబ్ రిజిస్ట్రార్..**

ఈ దళారుల దగాకోరుతనానికి మున్సిపల్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోని కొందరు అధికారుల లంచగొండితనం పూర్తిగా తోడైందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బయట క్రియేట్ చేయించి తెచ్చిన డెత్ సర్టిఫికెట్, ఫ్యామిలీ లీగల్ సర్టిఫికెట్ దొంగదని స్పష్టంగా తెలుస్తున్నా, పైసల కక్కుర్తితో ఏమాత్రం విచారణ జరపకుండా అధికారులు కాసులకు కక్కుర్తి పడి సంతకాలు పెట్టేశారు. ఒక వార్డు కౌన్సిలర్ ఆఫీసు చుట్టూ తిరిగినా అవ్వని పనిని.. ఈ దళారి కేవలం రెండు రోజుల్లో ఇంటి నెంబర్ ఇప్పించి తీసుకొచ్చాడంటే, అధికారుల వద్ద వీరికి ఉన్న పలుకుబడి, చేతులు మారిన నోట్ల కట్టల ప్రభావం ఎంతటిదో అర్థమవుతోంది.

**తిరిగేది ప్రతిపక్షంలో.. అండదండలు అధికార పార్టీవా**

ఈ ఇద్దరు దళారులు బయటికి ప్రతిపక్షాల పనుల కోసం తిరుగుతున్నట్టు కలరింగ్ ఇస్తూనే, తెరవెనుక అధికార పార్టీకి చెందిన ఒక ప్రముఖ నాయకుడి అండదండలతో చక్రం తిప్పుతున్నట్లు పట్టణ ప్రముఖులు గుసగుసలాడుకుంటున్నారు. రాజకీయ బలం, లంచగొండి అధికారుల అండ చూసుకొని లక్షల్లో సెటిల్‌మెంట్లు చేస్తూ అమాయకుల కడుపు కొడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం స్పందించి ఈ నకిలీ సర్టిఫికెట్ల ముఠాపై, వారికి సహకరించిన అధికారులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఇల్లందు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్ 25: (ప్రభాతవార్త)

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో రోడ్డు భద్రతపై సమీక్షించారు. జిల్లాలోని వివిధ ప్రమాదకర, సున్నితమైన రహదారి ప్రాంతాల పరిస్థితిని జిల్లా కలెక్టర్ సమీక్షించి, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలపై సంబంధిత అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు. జిల్లా




కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, రోడ్డు భద్రతకు అవసరమైన సామగ్రి, పరికరాలను కొనుగోలు చేయాలని సూచించారు. ఇతర జిల్లాల్లో చేపట్టిన పనులకు సంబంధించిన వర్క్ ఆర్డర్లను పరిశీలించి, అక్కడ వినియోగించిన సామగ్రి స్పెసిఫికేషన్లు, ప్రమాణాలను క్రాస్ చెక్ చేసి, అదే తరహా స్పెసిఫికేషన్లతో అవసరమైన సామగ్రికి ఆర్డర్లు ఇవ్వాలని ఆదేశించారుప్రతి రోడ్డు ప్రాంతంలో అవసరమైన భద్రతా చర్యలు చేపట్టే ముందు, చర్యలు పూర్తయిన తర్వాత ఫొటోలతో కూడిన నివేదికను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్డుపై వాహనాలు నిలిపే పరిస్థితి ఏర్పడకుండా ఆయా సంస్థల యాజమాన్యాలతో సమన్వయం చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరంలో రోడ్‌సైడ్ పార్కింగ్ వల్ల అధిక సమస్యలు ఎదురవుతున్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ సమస్య నివారణకు తగిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమైన రహదారుల పక్కన రోడ్ సైడ్ పార్కింగ్ లేకుండా చూడాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా వాహనాలు నిలపకుండా అవసరమైన నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి రామానుజమ్, ఆర్ అండ్ బి ఎస్ ఈ యుగంధర్ రావు, జిల్లా వైద్య, ఆరోగ్యాధికారి డా. రామారావు, జిల్లా రవాణాధికారి జగదీష్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య, డిఈఓ సదానందం, ఎన్హెచ్ఏఐ పిడి దివ్య, మునిసిపల్ కమీషనర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# వానలు దంచికొడుతున్న వేళ..

**విద్యార్థుల భద్రతకు పకడ్బందీ చర్యలు!**

**పాఠశాలల్లో అప్రమత్తతపై డీఈఓ కీలక ఆదేశాలు**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

భారీ వర్షాల నేపథ్యంలో పాఠశాలల్లో విద్యార్థుల భద్రతకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశించారు. విద్యుత్ స్విచ్‌లు, వేలాడే వైర్లు, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లకు విద్యార్థులు దూరంగా ఉండేలా చూడాలని సూచించారు. శిథిల భవనాల్లో తరగతులు నిర్వహించవద్దని, నిర్మాణ పనుల గుంతల్లో నీరు నిలిస్తే వెంటనే తొలగించి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కాంపౌండ్ గోడలు, బావులు, సెప్టిక్ ట్యాంకులు, నీటి ట్యాంకుల వద్దకు పిల్లలను వెళ్లనీయవద్దన్నారు. పాఠశాల ఆవరణలోని పొదలు, పిచ్చిమొక్కలను తొలగించాలని, పైకప్పులపై నీరు నిలవకుండా చర్యలు తీసుకో వాలని సూచించారు. మధ్యాహ్న భోజనం పరిశుభ్రంగా, వేడిగా అందించాలని, తాగునీటి ట్యాంకులను శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అత్యవసర సేవల ఫోన్ నంబర్లను పాఠశాలల్లో ప్రదర్శించాలని, విద్యార్థులతో ఎలాంటి ప్రమాదకర పనులు చేయించవద్దని స్పష్టం చేశారు. వర్షాలు తగ్గిన తర్వాత కూడా భద్రతా ఎస్ఓపి లను ప్రతిరోజూ అమలు చేయాలని డీఈఓ సూచించారు.

# ఫార్మసిస్టుల కొరత.. సేవలపై భారం

**సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో ప్రపంచ ఫార్మసిస్ట్ డే వేడుకలు**

**ఖాళీ పోస్టులను త్వరితగతిన భర్తీ చేయాలి..**

**డిమాండ్‌కు స్పందించిన సీఎంవో**

కొత్తగూడెం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:



సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో ఫార్మసిస్టుల కొరత తీవ్రంగా ఉందని, ఖాళీ పోస్టుల కారణంగా ఉన్న సిబ్బందిపై పనిభారం పెరుగుతోందని సీనియర్ ఫార్మ సిస్టులు పేర్కొన్నారు. ఫార్మసిస్టులు, ఎక్స్‌రే, ల్యాబ్ టెక్నీషియన్లు, వార్డు ఇన్‌చార్జ నర్సులు తదితర కీలక పోస్టులను త్వరితగతిన భర్తీ చేయాలని కోరారు. ప్రపంచ ఫార్మసిస్ట్ డే సందర్భంగా శుక్రవారం సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అంశం ప్రస్తావనకు వచ్చింది. ముందుగా చరక మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఫార్మసీ ఇన్‌చార్జ్, స్టోర్స్ అధికారి ఎం. నిర్మల అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి సింగరేణి ప్రధాన ఆస్పత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అడిషనల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ ఉషా, డాక్టర్ సునీల్ విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు.

**ఖాళీల భర్తీకి చర్యలు**

చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్. కిరణ్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచ ఫార్మసిస్ట్ డే సందర్భంగా ఫార్మసిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి కార్మి కులు, ఉద్యో గులు, వారి కుటుంబ సభ్యులకు ఫార్మసిస్టులు అందిస్తున్న సేవలను అభినం దించారు. ఖాళీగా ఉన్న ఫార్మసిస్టు పోస్టులతో పాటు చీఫ్ ఫార్మసిస్ట్, ఎక్స్‌రే, ల్యాబ్ టెక్నీషియన్ తదితర పోస్టుల భర్తీకి అవసరమైన చర్యలు తీసుకుం టామని తెలిపారు. అనంతరం సీనియర్ ఫార్మసిస్ట్ దోస నాగగీతను ఘనంగా సన్మానించారు. వైద్యులు, ఫార్మసిస్టులు, ఆస్పత్రి సిబ్బంది పరస్పరం ప్రపంచ ఫార్మసిస్ట్ డే శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ నాగరాజు, డాక్టర్ కృష్ణమూర్తి, జి. వెంకటరెడ్డి, వాణిశ్రీ, లక్ష్మీకాంత, నాగగీత, అచ్చమ్మ, స్నేహలత, మంజుల, బిందు, మమత, ఎ. మోహన్, టెక్నీషియన్లు ప్రకాష్, అజ్మీర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఇందిరానగర్‌కు ఇదేనా ప్రజాపాలన.

**..?365 రోజులూ మురుగునీటిలోనే బతుకులు**

**మూడేళ్లుగా కనిపించని అభివృద్ధి**

**కోటి రూపాయల నిధుల మాటేమైంది..?**

**డ్రైనేజీ నిర్మాణం ఎక్కడ..?**





వైరా టౌన్ సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త)

ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యం అంటూ గొప్పలు చెప్పుకుంటున్న పాలకులకు వైరా పట్టణంలోని 14వ వార్డు ఇందిరానగర్ కాలనీ పరిస్థితి కనిపించడం లేదా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఏడాది పొడవునా కాలనీలో మురుగునీరు ప్రవహిస్తున్నా, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం హామీలు. గెలిచిన తర్వాత ప్రజలకు ముఖం చాటేయడమేనా ప్రజాపాలన అంటూ స్థానికులు నిలదీస్తున్నారు. గెలిచి మూడేళ్ల కావస్తున్నా తమ దళిత కాలనీలో కనీసం తట్ట మట్టి పోసిన దాఖలాలు కూడా లేవని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో సీసీ రోడ్లు నిర్మించినప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం కనీసం డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడంలోనూ విఫలమైందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మురుగునీటి కాలువలు లేకపోవడంతో మురికినీరు రోడ్లపై పారుతూ కాలనీ మొత్తం మురికి గుంతలను తలపిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోటి నిధుల మాట ఏమైంది?ఇందిరానగర్ కాలనీ అభివృద్ధికి కోటి రూపాయల నిధులు వచ్చాయని చెప్పి మూడు నెలలు గడిచినా పనులు ఎందుకు ప్రారంభం కాలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. నిధులు నిజంగా మంజూరయ్యాయా? మంజూరైతే ఎక్కడ ఉన్నాయి? వాటితో ఏ పనులు చేపట్టారు? అనే విషయాలను ప్రజలకు స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించకుండా “ఇందిరమ్మ రాజ్యం” అని చెప్పుకోవడం ఎందుకని ఆదూరి ప్రేమ్ కుమార్ ప్రశ్నించారు. ఓట్ల సమయంలో ప్రజల ఇళ్ల చుట్టూ తిరిగి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత అదే ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. “డ్రైనేజీలు నిర్మించడం చేతకాకపోతే చేతకాదని బహిరంగంగా ఒప్పుకోండి. ప్రజల సమస్యలను పరిష్కరించే సామర్థ్యం లేకపోతే పదవుల్లో ఎందుకు కొనసాగుతున్నారు? అవసరమైతే పదవులకు రాజీనామా చేయండి” అంటూ ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇందిరానగర్ దళిత కాలనీని చెత్తకుప్పగా, మురుగునీటి గుంతలుగా మార్చే పరిస్థితి ఇకనైనా ఆపాలని కోరారు. ప్రజాపాలనపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే 14వ వార్డు ఇందిరానగర్ కాలనీని అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే సందర్శించి పరిస్థితిని పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మాటలు కాదు. పనులు కావాలి. హామీలు కాదు. డ్రైనేజీలు కావాలి. కాలనీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

# వర్షాకాలం వలన వచ్చే సీజనల్ పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

## మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళమురళికృష్ణ



వైరా టౌన్ సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త)

కొద్ది రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న వేళ వైరా మున్సిపాలిటీ పరిధిలో ప్రజలందరూ అప్రమతతో ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ తెలిపారు. వర్షాలతో దోమల బెడద పెరిగే అవకాశం ఉన్నందున ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలి. కిటికీలు, తలుపులకు దోమతెరలు ఏర్పాటు చేసుకోవాలి అని మలేరియా డెంగ్యూ, చికున్‌గున్యా నివారణకు ప్రతి శుక్రవారం “డ్రై డే“ పాటించి నిల్వ నీటిని తొలగించాలని డాక్టర్ చంద్రకళ సూచించారు. శరీరానికి తగినంత నీరు తీసుకోవాలని ఆకుకూరలు కొబ్బరి నీళ్లు తీసుకోవాలని చంద్రకళ సూచించారు. ఏ జ్వరమైన రెండు మూడు రోజులు కంటే ఎక్కువ ఉంటే ప్లేట్లెట్స్ పడిపోయే అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ చంద్రకళ తెలిపారు. ఇంటి పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఆమె కోరారు. నీటి ద్వారా వచ్చే వ్యాధులను నివారించేందుకు కాచి చల్లార్చిన లేదా ఫిల్టర్ చేసిన నీటినే తాగాలి. భోజనానికి ముందు, తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. వైరల్ జ్వరాలు, ఇన్‌ఫ్లుయెంజా లక్షణాలు ఉంటే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని. అత్యవసర పరిస్థితుల్లో 108కు కాల్ చేయాలి. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ప్రత్యేక పడకలు, ఐవీ ద్రవాలు, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచారని ఏఎన్ఎంలు, ఆశా, అంగన్‌వాడీ సిబ్బంది వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయిని డాక్టర్ కాపా చంద్రకళ తెలిపారు.

## త్రీఫేస్ ట్రాన్స్ఫారాన్ని ప్రారంభించిన కాపా చంద్రకళ



వైరా టౌన్ సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త)

వైరా మున్సిపాలిటీ పరిధిలో ఏడో వార్డు కౌన్సిలర్ పణితి సైదులు ఆధ్వర్యంలో 100 కేవీ 3 ఫేస్ ట్రాన్స్ఫారాన్ని విద్యుత్ శాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు. గృహాలకు వినియోగించే కరెంటు లో వోల్టేజ్ రావడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారని గ్రహించిన కౌన్సిలర్ పణితి సైదులు. ఏడో వార్డుకి నాలుగో వార్డ్ కి కలిపి కొత్త ట్రాన్స్ఫర్ ని నిర్మించాలని విద్యుత్ శాఖ అధికారులను కోరగా ట్రాన్స్ఫారాన్ని ఏర్పాటు చేశారు. ఏడో వార్డు స్థానికులు కౌన్సిలర్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాపా చంద్రకళ, ఏడో వార్డు కౌన్సిలర్ పణితి సైదులు, ముళ్లపాటి సీతారాములు, కాపా మురళీకృష్ణ, శ్యాంబాబు, వేముల రత్నాకర్, చెరుకూరి శ్రీను సరిపుడి కోటేశ్వరరావు, పనితీ నాగార్జున, అబ్బాస్, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో నిలిచిన నీటిని తొలగించిన సర్పంచ్

కామేపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :

కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామంలో గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాల కు ప్రధాన రహదారిపై వర్షపు నీరు నిలిచిపోవడం తో పాటు, లోతట్టు ప్రాంతాల్లోని కొన్ని ఇళ్లలోకి కూడా నీరు చేరిం ది.ఈ సమస్యను గుర్తించి స్పందించిన సర్పంచ్ అచ్చుమ్మ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అరెం రవి దగ్గరుండి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం జేసీబీ సహాయంతో నిలిచిన వర్షపు నీరు బయటకు వెళ్లేలా మార్గాన్ని క్లియర్ చేయించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు కృషి చేసిన సర్పంచ్ అచ్చుమ్మ,జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అరెం రవి కి గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

## ఘనంగా కలశ పూజ ,నిమజ్జనంలో పాల్గొన్న ఆర్యవైశ్య మహిళలు



తల్లాడ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

తల్లాడ లోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వినాయకుడి కుంకుమార్చన కలిసా పూజ



కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు ఈ ఏడాది గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆర్యవైశ్యులు మంత్రి పొంగులేటిని స్థానిక శాసన సభ్యురాలు భర్త డాక్టర్ దయానందును ఆహ్వానించి11 రోజు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు మండపం వద్ద సాయంత్రం నుండి హడావుడి కనిపించగా రాత్రి నిమజ్జనం కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్య లో హాజరై కోలాట మాడుతూ విగ్రహం ముందు మూడు బృందాలుగా విడిపోయి వినాయకుడికి వీడ్కోలు పలికారు కార్యక్రమంలో నంబూరి మోహన్ రావు నంబూరు నారాయణరావు జవ్వాజి నగేష్ సోదరులు బొజ్జ నరసింహారావు అను మోలు సర్వేశ్వరరావు సతీష్ వేమిశెట్టి వెంకటేశ్వరరావు నంబూరు శీను గుర్రం గుణాకర్ లగడపాటి నెహ్రూ వేమిశెట్టి జగదీష్ షరాబు మణికంత వేమిశెట్టి దిలీప్ సంతోష్ పసుమర్తి హరీష్ నంబూరి కనకయ్య రంగా రమేష్ మురళి పసుమర్తి మురళి పాల్గొన్నారు

# నేరాలు-దారుణాలు

## రీ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి.

## .రీ సర్వే పరిశీలించిన కలెక్టర్



కూసుమంచి, సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త ) :

కూసుమంచి మండలంలో చేపట్టిన భూముల రీ సర్వే ను జిల్లా కలెక్టర్ దివాకర టీ ఎస్ శుక్రవారం పరిశీలించారు. ఈశ్వరమాధారంలో జరుగుతున్న రీసర్వేను తహసీల్దార్ డి. సైదుల తో కలిసి కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో కలెక్టర్ మాట్లాడారు. సర్వే చేసేటప్పుడు రైతుల వివరాలు సరిహద్దులు పక్క రైతుల వివరాలు వారి సమక్షంలోనే సర్వే చేయాలని రెవెన్యూ అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. అధికారులు రైతులతో సమన్వయం చేసుకుంటూ ప్రీ సర్వేను గారి దగ్గర పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని అన్నారు. మండలంలో మూడు గ్రామాలను భగత్ వీడు, ఈశ్వర మాదారం, మల్లేపల్లి పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినట్టు కలెక్టర్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు తహసిల్దార్ డి సైదులు, ఆర్ ఐ లు రాము, జ్యోతి, రెవెన్యూ సిబ్బంది, సర్వే బృందాల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం..

కూసుమంచి, సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త ) :

కూసుమంచి మండల వ్యాప్తంగా ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం జీళ్లచెరువు గ్రామంలోని ఊర చెరువు వద్ద ఏర్పాటుచేసిన నిమజ్జనం ఘాట్ నందు మండలంలోని సుమారు 84 విగ్రహాలను నిమజ్జనం చేసినట్టు ఎంపీడీవో జశ్వంత్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా నిమజ్జనం ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయినట్లు తెలిపారు. అన్ని శాఖల అధికారులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జోరు వానలో కూడా అర్ధరాత్రి వరకు నిమజ్జనం ప్రక్రియ కొనసాగిందని ఆ నిమజ్జన ప్రక్రియలో భాగస్వాములైన విద్యుత్ శాఖ, పోలీస్, ఫైర్, వైద్యారోగ్య శాఖ, పంచాయతీరాజ్ తదితర అధికారులందరి సేవలను కొనియాడారు. పంచాయతీరాజ్ విభాగంలోని పలు పంచాయతీల కార్యదర్శుల సేవలను ప్రత్యేకంగా కొనియా డారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన దండి

కొణిజర్ల సెప్టెంబర్ 25 ప్రభాత వార్త:

అమ్మపాలెం గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో చనిపోయిన పలువురి కుటుంబాలను సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, స్తానిక పార్టీ నాయకులతో కలిసి పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చినారు. గ్రామానికి చెందిన మణిగా రామకృష్ణ ఇటీవల హాస్పిటల్లో వైద్యం పొందుతూ మరణించాడు వారికి ఇద్దరు కూతుర్లు వారింటికెళ్లి భార్యను తల్లిదండ్రులను పరామర్శించి చిన్న పిల్లలను ఓదార్చినారు భవిష్యత్తులో పార్టీ పరంగా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం తేజావత్ హరి అతని భార్య ఇద్దరు ఒకేరోజు చనిపోయి పిల్లలు అనాథలయ్యారు వారి కుటుంబ సభ్యులను కూడా ప్రమార్శించి వారి పిల్లలను ఓదార్చారు పిల్లలకు చదువులకి కావలని నటువంటి పాఠశాలల్లో మాట్లాడి సహాయసహకారాలు అందిస్తామన్నారు .ఈ కార్యక్రమంలో యర్రా బాబు , గడల భాస్కర రావు , మ నగ కోటేశ్వర రావు, షేక్ గాలిబ్ పాషా , నాగేశ్వ రరావు , వెంపటి నరసరావు, జడ వెంకన్న, కోళ్లూరి పాల్గొన్నారు.


**కోర్టు నోటీసు**

iN THE COURT OF THE HON"BLE AGENT TO GOVT. (COLLECTOR COURT) AT BHADRADRI KOTHAGUDEM

**OS. NO. 338/2025**

Between : Tejavath RaviKumar. Petitioner/plaintiff And Tejavath Devi W/O, Ravi kumar Age:45yrs, House Wife, R/o, Gandhi nagar, Navabharat, Paloncha, Bhadradri Kothagudem. Respondent /Defendant court notice

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా, పైన కేసులు మీకు కోర్టు సమన్లు జారీ చేయబడినవి అవి మీకు సాధారణ పద్ధతిలో అందజేయడం సాధ్యం కాలేదు/ మీరు స్వీకరించలేదు. అందువల్ల గౌరవనీయ కోర్టు వారి అనుమతితో ఈ పత్రిక ప్రకటన ద్వారా మీకు నోటీసు ఇవ్వబడుచున్నది. కావున మీరు తేదీ 26.9. 2026 ఉదయం 10:30 నిమిషాలకు భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ గారి కోర్టు నందు మీరు వ్యక్తి గతంగా లేదా మీ తరపు న్యాయవాది తో హాజరు కాగలరు. ఒక వేళ హాజరు కాకపోతే కోర్టు వారు తదుపరి చర్యలు తీసుకో బడును.

Date :26.9.2026 కొత్తగూడెం.

**ఇట్లు :**

**బోడ వినయ్ కుమార్, అడ్వకేట్, కొత్తగూడెం**



## మహా ధర్నా కరపత్రాలు విడుదల

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 25)

ఏజెన్సీలోని ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై అక్టోబర్ 5వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగే మహాధర్నాకు ఆదివాసీలు కదలి రావాలని దుమ్ముగూడెం మండల ఆదివాసి సంఘాల ఐక్య వేదిక నాయకులు పిలుపు నిచ్చారు ఈ సందర్భంగా మహా ధర్నా కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను శుక్రవారం విడుదల చేశారు ఏజెన్సీలోని ఆదివాసి యువత ఎదుర్కొంటున్న విద్య ఉపాధి సమస్యలు పరిష్కరించాలని ఏజెన్సీ లో చట్టాలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు పార్టీలకతీతంగా ఆదివాసి నాయకులు ఈ మహాధర్నాకు తరలిరావాల ని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్య క్షుడు సోయం కామరాజు జిల్లా అధ్యక్షుడు సోందె మల్లుదొర జిల్లా ఉపాధ్యక్షుడు కుర్సం రవి మండల నాయకులు కుర్సం సీతయ్య ఆదివాసి సేన జిల్లా నాయకులు కాటిబోయిన శ్రీను కుంజ ప్రసాద్ తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకుడు సరియం కోటేశ్వరావు పెనుబల్లి ప్రసాద్ గోపాల్ సరియం కోటేశ్వరరావు ఆదివాసి సర్పం చులు సరియం రాజమ్మ వెంకటేష్ ఆదివాసి యువత తదితరులు పాల్గొన్నారు

## తాళ్లగొమ్మూరులో రికార్డు ధర పలికిన లడ్డూ వేలం

### రూ.51 వేలతో వినాయకుడి ప్రసాదం చల్లకోటి పూర్ణ సొంతం

సారపాక, ప్రభాతవార్త:



సారపాక తాళ్లగొమ్మూరు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లడ్డూ వేలం పాటను భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. స్వామివారి ప్రసాదమైన లడ్డూను సొంతం చేసుకునేంద  ుకు భక్తులు ఉత్సాహంగా వేలం పాటలో పాల్గొన్నారు. ఈ వేలం పాటలో చల్లకోటి పూర్ణచంద్రరావు రూ.51,000ల రికార్డు ధరకు లడ్డూను దక్కించుకున్నారు. స్వామివారి ప్రసాదాన్ని పొందడం తనకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నట్లు పూర్ణచంద్రరావు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ.. శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి ప్రసాదం తమ కుటుంబానికి స్వామివారి అనుగ్రహానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. పూర్ణచంద్రరావు కుటుంబం స్వామివారి ఆశీస్సులతో సుఖసంతోషాలతో, ఆయురారో గ్యాలతో వర్ధిల్లాలని

## ఘనంగా వందేమాతరం సామూహిక గానం

బూర్గంపాడు, ప్రభాతవార్త:



వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో వందేమాతరం సామూహిక గాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వై. వెంకటేశ్వర్లు ,గోవర్ధన్, కమిటీ సభ్యులు, ప్రధానా చార్యులు, ఆచార్య బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వందేమాతరం గేయ రచయిత బంకించంద్ర చటర్జీ గురించి వై. వెంకటేశ్వర్లు విద్యార్థులకు వివరించారు. గేయం ప్రాముఖ్యతను, దేశభక్తి భావాన్ని పెంపొందించుకోవాల్సిన అవస రాన్ని వివరించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు, కమిటీ సభ్యులు కలిసి వందేమాతరం సామూహిక గానం నిర్వహించారు.

## ఘనంగా 'భూమా జోన్ సోషల్' వేడుకలుసేవా పురస్కారాలు అందజేత



సారపాక, ప్రభాతవార్త:

వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా 106ఏ, రీజియన్-1, జోన్-2 ఆధ్వర్యంలో జోన్ చైర్మన్ భూమా వెంకట చంద్రశేఖర్ అధ్యక్షతన 'భూమా జోన్ సోషల్' వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాసవి క్లబ్ గ్రేటర్ సారపాక ఆతిథ్యమిచ్చిన ఈ కార్యక్రమాన్ని జోన్ ప్రథమ మహిళ భూమా వెంకట నాగలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ కొత్తా వెంకటేశ్వరరావు, పరిశీలకుడిగా మాసెట్టి వరప్రసాద్ హాజరయ్యారు. అతిథులు మాట్లాడుతూ వాసవి క్లబ్బులు సమాజహితమే ధ్యేయంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని కొనియాడారు. సమాజసేవలో విశేష కృషి చేసిన వాసవి క్లబ్ గ్రేటర్ సారపాక, వాసవి క్లబ్ వనిత సారపాక, వాసవి క్లబ్ మణుగూరులకు సేవా పురస్కారాలు అందజేసి సత్కరించారు. ఈకార్య క్రమంలో జిల్లా అధికారులు, క్లబ్ ప్రతినిధులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నదానానికి 33 టిక్కీల బియ్యం అందజేత

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 25)



దుమ్ముగూడెం మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో నున్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచల క్షేత్రంలో నిత్య అన్నదాన కార్యక్రమానికి 33 టిక్కీలు 50వేల రూపాయలు విలువ చేసే బియ్యాన్ని లక్ష్మీ నగరం గ్రామానికి చెందిన కొట్ల రమేష్ అనే దాత అందించారు ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి మాట్లాడుతూ చిన్న అరుణాచల క్షేత్రంలో నిత్య అన్నదానానికి బియ్యం నిండుకున్న సందర్భంలో ఆ అరుణాచలేశ్వర స్వామి పంపినట్లుగా కొట్ల రమేష్ అనే దాత వచ్చి 33 టిక్కీలు బియ్యాన్ని అందించడం సంతోషకరమని ఆయన అన్నారు భక్తులకు అందించే అన్నదాన కార్యక్రమానికి ఎన్నో పర్యాయాలు ఆలయానికి బియ్యం అందించారని రమేష్ సహృదయానికి శివనాగ స్వామి కృతజ్ఞతలు తెలిపారు

# భారీ వర్షాలకు చెరువుల్లో జలకళ

### దుమ్ముగూడెం మండలంలో నిండుకుండలా పలుచెరువులు

### బైరాగులపాడు సున్నంబట్టి ప్రధాన రహదారి పైకి వరద నీరు

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 25)

దుమ్ముగూడెం మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అనేక చెరువులు పూర్తిస్థాయిలో నిండి నిండు కుండలను తలపి స్తున్నాయి మండల పరిధిలోని కొంగ వాగు చెరువు గంగోలు చెరువు చాకి ంవ కుంట రామచంద్రపురం చిన్న గుబ్బల మంగి తదితర చెరువుల్లోకి భారీ గా వరద నీరు చేరడంతో చెరువులు పూర్తిస్థాయిలో నిండి అలుగు పారు తున్నాయి బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం ప్రభావంతో దుమ్ము గూడెం మండలంలో వర్షాలు దంచి కొట్టాయి గత రెండు రోజులుగా జనజీవ నం అస్తవ్యస్తంగా మారింది వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతాంగానికి వాయుగున్న ప్రభావంతో వర్షాలు పడడంతో రైతుల్లో ఆనందం వెల్లువెత్తుతున్నాయి

బైరాగులపాడు సున్నంబట్టి ప్రధాన రహదారి పైకి వరద నీరు

గత మూడు రోజులుగా దుమ్ముగూడెం మండలంలో పడుతున్న భారీ వర్షాలకు అనేక



వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి మండల పరిధిలోని ప్రజల పల్లి గ్రామపంచాయతీలో నున్న బైరాగులపాడు సున్నం బట్టి గ్రామాల మధ్య ప్రధాన రహదారిపైకి వరద నీరు చేరడంతో ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి

పెరుగుతున్న గోదావరి నీటిమట్టం

బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం ప్రభావంతో ఇటీవల గోదావరి ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల దుమ్ముగూడెం గ్రామాల వద్ద గోదావరి నీటిమట్టం క్రమేపి పెరుగుతుంది అలాగే తాలిపేరు ప్రాజెక్టు నుండి దిగువకు విడుదల చేస్తున్న వరద ప్రవాహం వల్ల కూడా గోదావరి నీటిమట్టం క్రమేపి పెరుగుతుందని శుక్రవారం సాయంత్రం దుమ్ముగూడెం హెడ్ లాక్స్ వద్ద గోదావరి నీటిమట్టం పది అడుగులకు చేరిందని గోదావరి నీటిమట్టం ఇంకా పెరుగుతుందని నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు






## తెల్లం మహేష్ చిత్రపటానికి ఎమ్మెల్యే నివాళులు

దుమ్ముగూడెం: ప్రభాత వార్త (సెప్టెంబర్ 25)

దుమ్ముగూడెం మండలం చిన్న బండిరేవు గ్రామానికి చెందిన భద్రాచలం శాసన సభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు తమ్ముడు కుమారుడు తెల్లం మహేష్ ఇటీవల మృతి చెందాడు మృతుడు మహేష్ దశ దిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు శుక్రవారం పాల్గొని మహేష్ చిత్రపటానికి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ సర్పంచులు మట్ట వెంకటేశ్వర్లు తునికి జయరావు కల్లూరి ఆదినారాయణ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కారం నవీన్ యూత్ నాయకులు కొమరం గజేందర్ కుంజా ప్రసాద్ కుంజ అర్జున్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు

### మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

యువ క్రీడాకారుడు బండి రేవు గ్రామం చెందిన తెల్లం మహేష్ దశ దిశ కార్యక్రమంలో దుమ్ముగూడెం యువత పాల్గొని 20 వేల రూపాయలు ఆర్థిక సాయం ఆ కుటుంబానికి అందించారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం యువత తరపున కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ బి ఆర్ఎస్ మండల కన్వీనర్ కనితి రాముడు మరియు యూత్ సభ్యులు గోసుల వెంకట్ కల్లూరు సుమన్ కాకా రాధాకృష్ణ చిన్న నల్లబల్లి సర్పంచ్ తునికి జై రావు పర్ణశాల ఉపసర్పంచ్ వాగే శ్రీధర్ కాశినగరం సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ పాశం సందీప్ వెంకటేశ్వర్లు బాడిన రమేష్ పాల్గొన్నారు

## పార్ట్‌టైం ఫ్యాకల్టీ పోస్టులకు దరఖాస్తులు

భద్రాచలం, సెప్టెంబర్ 25(ప్రభాతవార్త):



ఖమ్మం రీజియన్‌లోని గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి తాత్కాలిక ప్రాతిపదికన పార్ట్‌టైం ఫ్యాకల్టీ పోస్టులను భర్తీ చేయనున్నట్లు ఐటీడీఏ పీఓ బి. రాహుల్ తెలిపారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన అర్హులైన గిరిజన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు పేర్కొన్నారు. పీజీలో కనీసం 55 శాతం మార్కులతో పాటు బీఈడీ అర్హత కలిగి ఉండాలని తెలిపారు. మహిళా విభాగంలో జేఎల్ తెలుగు పోస్టు ఒకటి ఖాళీగా ఉందన్నారు. జనరల్ విభాగంలో జేఎల్ తెలుగు ఒకటి, గణితం రెండు, ఫిజిక్స్ ఒకటి, పీజీటీ గణితం ఒక పోస్టు చొప్పున ఖాళీలు ఉన్నాయని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు సెప్టెంబర్ 26 ఉదయం 10 గంటల నుంచి 28వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు సమర్పించాలి. దరఖాస్తులను విద్యార్హతల ధ్రువపత్రాల నకళ్లతో కలిపి ఆర్‌సీఓ గురుకులం కార్యాలయం, ఐటీడీఏ భద్రాచలంలో అందజేయాలి. విద్యార్హత మార్కులు, డెమో ఆధారంగా అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని రాహుల్ తెలిపారు. మహిళా విద్యాలయంలో మహిళా అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని ఆర్‌సీఓ అరుణకుమారి పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 8500136628 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

# క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ తప్పనిసరి




## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి రామారావు

### ఖమ్మం లో పలు ఆసుపత్రుల ఆకస్మిత తనిఖీలు



**ఖమ్మం వైద్య విభాగం సెప్టెంబర్ 25(ప్రభాత వార్త )**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిబంధన ప్రకారం ప్రతి ప్రైవేటు ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ తప్పనిసరి అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి రామారావు అన్నారు. శుక్రవారంఖమ్మం పట్టణంలోని శ్రీమంతా హాస్పిటల్, సాయి మారుతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ల ను, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి రామారావు సందర్శించినారు. హాస్పిటల్‌లో అందిస్తున్న వైద్య సేవలు, వైద్యులు మరియు సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న చికిత్సా విధానం, ఆసుపత్రి నిర్వహణ, రిజిస్టర్లు మరియు సంబంధిత రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలు, వార్డులు, ప్రయోగశాల, ఫార్మసీ తదితర విభాగాలను పరిశీలించి, అవసరమైన వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.హాస్పిటల్‌లో క్లినికల్ ఇష్టబ్లిషమెంట్స్ Act, 2010, సంబంధిత నిబంధనల ప్రకారం అవసరమైన రికార్డులు, అనుమతులు, వైద్యులు మరియు పారామెడికల్ సిబ్బంది అర్హత ధ్రువపత్రాలు, రిజిస్ట్రేషన్ వివరాలు అందుబాటులో ఉండేలా చూడాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి సూచించారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు, ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రత, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, రోగుల భద్రత మరియు ప్రజారోగ్య ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. అదేవిధంగా ప్రజలకు అందించే వైద్య సేవల్లో నాణ్యతా ప్రమాణాలు, పారదర్శకత మరియు రోగుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని డాక్టర్ డి. రామారావు తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించిన పక్షంలో సంబంధిత చట్టాలు మరియు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బిందు శ్రీ, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ మోతియా, డాక్టర్ ఐ మూర్తి, జూనియర్ అసిస్టెంట్ రాజేందర్, డీఈవో రాజేష్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## ఎస్‌బీఐటీలో ఘనంగా గణేష్ నిమర్జన వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 25, ప్రభాత వార్త**



స్థానిక ఎస్. బీ. ఐ. టీ కళాశాలలో గణేష్ నిమర్జన వేడుకలు శుక్రవారం కళాశాల ప్రాంగణం లో ఘనంగా నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. మొదట విద్యార్థులు అధ్యాపకులు, సిబ్బంది సమక్షంలో గణేష్ శోభా యాత్ర ను నిర్వహించి తదనంతరం నిమర్జన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడును భక్తి శ్రద్ధలతో సాగనంపడం మన ఆచారమని తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ ధాత్రి మాట్లాడుతూ తొమ్మిది రోజులు పూజలందుకున్న గణనాథుడు ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు. ఖమ్మం ప్రజలు ఈ సంవత్సరం సుఖ సంతోషాలతో ఉండాలని కళాశాల వైస్ చైర్మన్ కే.శ్రీ చైతన్య వేడుకున్నారు.శోభా యాత్ర లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయని కళాశాల ప్రిన్సిపాల్ డా++ జి.రాజ్ కుమార్ తెలిపారు. విద్యార్థులు అధ్యాపకులు భక్తి ప్రపత్తులతో శుభ యాత్ర లో పాల్గొన్నారని, నిమర్జన కార్యక్రమాలలో అధిక సంఖ్యలో పాల్గొని ఆ గణనాథునికి వీడుకోలు పలికారని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డు వేలం కార్యక్రమంలో కళాశాలకు చెందిన ఈ.సి. ఈ విభాగం వారు 21,000 రూపాయలకు దక్కించుకున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్, డా++ ఏ. వి. వి.శివ ప్రసాద్, గంధం శ్రీనివాస్, వివిధ విభాగపు అధినేతలు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## భద్రాచలానికి మూడో కోర్టు మంజూరు

### బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంబరాలు.. తీపి పదార్థాల పంపిణీ



**భద్రాచలం, సెప్టెంబర్ 25(ప్రభాతవార్త):**

భద్రాచలంలో మూడో కోర్టుగా జూనియర్ సివిల్ జడ్జికమ్అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్‌క్లాస్ కోర్టును మంజూరు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీఓఎంఎస్ నం.59 పట్ల భద్రాచలం బార్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. శుక్రవారం కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు ఆనందోత్సవాలు నిర్వహించి తీపి పదార్థాలు పంపిణీ చేశారు.ఏజెన్సీ ప్రాంత ప్రజలు, గిరిజనులు, పేదల న్యాయ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నూతన కోర్టు మంజూరుకు సహకరించిన హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ భీమపాక నగేష్, జస్టిస్ కాజా శరత్‌లకు బార్ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపింది. కోర్టు సాధనకు కృషి చేసిన అధ్యక్షుడు కొడాలి శ్రీనివాసన్, ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి, కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులను అభినందించింది.కోర్టు మంజూరుకు సహకరించిన సీఎం ఎ.రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావుకు ధన్యవాదాలు తెలిపారు. నూతన కోర్టుతో కేసుల విచారణ వేగవంతమై సుదూర ప్రాంతాల నుంచి వచ్చే గిరిజనులు, పేదలకు త్వరితగతిన న్యాయం అందే అవకాశం ఉందన్నారు.భద్రాచలంలో జిల్లా అదనపు కోర్టు సాధనకు ఇది తొలి అడుగుగా భావిస్తున్నామని, న్యాయవాదుల ఐక్యతతో భవిష్యత్తులో మరిన్ని న్యాయ సౌకర్యాలు సాధించేందుకు కృషి చేస్తామని బార్ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ తాతా లలిత, మాజీ అధ్యక్షుడు టి.చైతన్యతో పాటు పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## వృద్ధుల ఆరోగ్య పరిరక్షణకు వైద్య శిబిరం



**భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త:**

అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు, జిల్లా సంక్షేమ అధికారి సూచనల మేరకు మనవసేవ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం భద్రాచలం వృద్ధుల ఆశ్రమంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఆశ్రమంలోని వృద్ధులకు రక్తపోటు, మధుమేహం, బరువు తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు.కంటి సమస్యలు, కీళ్ల నొప్పులు, గుండె సంబం ధిత సమస్యలను వైద్యులు పరిశీలించారు. వృద్ధులకు ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రత, వ్యాయామం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత సీజన్‌లో వచ్చే జలుబు, దగ్గు, విరేచనాలు, జ్వరం వంటి అనారోగ్య సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైద్యుల సూచనల మేరకే మందులు వినియోగించాలని అవగాహన కల్పించారు .కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, పాల్గొన్నారు.

## జర్మన్ భాష శిక్షణ కోసం పేర్లు నమోదు చేసుకోవాలి

### జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

**ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్ 25: (ప్రభాతవార్త)**

నర్సింగ్, ఫిజియోథెరపిస్ట్ కోర్సులు పూర్తి చేసిన ఖమ్మం జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచితంగా జర్మన్ భాష శిక్షణ జిల్లా ఉపాధి కార్యాలయంలో టామ్ కామ్ ఆధ్వర్యంలో అందించనున్నామని, ఆసక్తి గల వారు జిల్లా ఉపాధి అధికారి కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జర్మన్ భాషా శిక్షణ అనంతరం నిర్వహించిన పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు జర్మనీలో షరతులతో కూడిన ఉద్యోగ ఎంపిక ధృవీకరణ పత్రం అందించబడుతుందని, మరిన్ని వివరాలకు కలెక్టరేట్ లోని జిల్లా ఉపాధి అధికారిణి కార్యాలయంలో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారిణి మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

## ఈపీఎఫ్ఓ నిధి ఆప్కే నికట్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ప్రాంతీయ పీ.ఎఫ్ కమిషనర్ శ్రీనివాస్

**ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్ 25:(ప్రభాతవార్త)**

ఖమ్మం జిల్లాలోని సంస్థల యజమానులు, ఉద్యోగులు, పెన్షనర్లు ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్, జిల్లా కార్యాలయం, ఖమ్మం వారు సెప్టెంబర్ 28న (సోమవారం) ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిధి ఆప్కే నికట్ కార్యక్రమాన్ని ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద నిర్వహించనున్నట్టు ప్రాంతీయ పీ.ఎఫ్. కమీషనర్ వై.డి. శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగులు, యజమానులు, పెన్షనర్లకు వివిధ సేవలు, అవగాహన కార్యక్రమాలు అందించ బడతాయి అని అన్నారు. ఉద్యోగుల కోసం ఆన్‌లైన్ సేవలపై అవగాహన కల్పించడం, కొత్తగా కవరైన సంస్థల యజమానులకు పరిచయం, ఆన్ లైన్ సేవల వివరాలు, పెన్షనర్ లకు జీవన్ ప్రమాణ, ఇతర సమస్యల పరిష్కారం, ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్ గార్ యోజనపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రాంతీయ పీ.ఎఫ్. కమిషనర్ శ్రీనివాస్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఫార్మాసిస్ట్‌లకు సన్మానం

**ఖమ్మం వైద్య విభాగం, సెక్టెంబర్ 25(ప్రభాత వార్త)**





ఖమ్మం నగరంలోని వెంకటేశ్వరనగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసిస్టులను ఘనంగా సన్మానించారు. శుక్రవారం అంతర్జా తీయ ఫార్మసిస్ట్ డే సందర్భంగా వెంకటేశ్వరనగర్ ఫార్మసిస్ట్ ముదసర్, శ్రీనివాసనగర్ ఫార్మసిస్ట్ రజితలను పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఐ. దేవిశ్రీ,సూపర్ వైజర్ జడ్. ఎస్. జయపాల్, హెచ్.ఈ.ఓ. వీరన్న ఆధ్వర్యంలో శాలువాలతో సత్క రించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా ప్రజల కు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఫార్మ సిస్టుల పాత్ర ఎంతో కీలకమని వైద్యాధికారి డాక్టర్ ఐ దేవిశ్రీ పేర్కొన్నారు. వైద్యులు సూచించిన మందులను ప్రజలకు సక్రమంగా అందించడంతో పాటు, మందుల వినియోగంపై అవగాహన కల్పించడంలో ఫార్మసిస్టులు ముఖ్యమైన బాధ్యతను నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు సౌజన్య, హసీనా, స్వాతి, సిస్టర్లు శారద, ప్రసన్న, రహీంబి, కావ్య, శశి, స్వప్న పాల్గొన్నారు.

# పోలీస్‌స్టేషన్‌లోనే కొట్లాట

**పోలీసుల ఎదుటే ఇరువర్గాల ఘర్షణ..**

**విధుల్లో ఉన్న సిబ్బందిని నెట్టివేత**

**కుటుంబ వివాదం కాస్తా పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో రచ్చగా మారిన వైనం**

**కేసులు నమోదు.. అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు**

*కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*

శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీస్‌స్టేషన్ ప్రాంగణమే ఇరువర్గాల ఘర్షణకు వేదికగా మారింది. కుటుంబ వివాదంపై ఫిర్యాదు చేసేందుకు వచ్చిన ఇరువర్గాలు మాటామాట పెరగడంతో పరస్పరం దూషించుకుంటూ దాడులకు దిగారు. ఘర్షణను అదుపు చేసేందుకు ప్రయత్నించిన పోలీసులను సైతం నెట్టివేసి విధులకు ఆటంకం కలిగించారు. ఈ ఘటన శుక్రవారం కొత్తగూడెం 3టౌన్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో చోటుచేసుకుంది.

కొరదల కుమార్–వినోద దంపతులకు సంబంధించిన కుటుంబ వివాదం నేపథ్యంలో ఇరువర్గాలు పోలీస్‌స్టేషన్‌కు వచ్చాయి. అక్కడే ఇరువర్గాల మధ్య వివాదం ముదిరి పరస్పరం దూషణలు, దాడులకు దారితీసింది. దున్నపోతుల రాజుపై ఇటుక/రాయితో దాడి చేయడంతో ముక్కుపై రక్తగాయం కాగా.. వెంకటమల్లు అనే మహిళను జుట్టు పట్టుకుని, చేతులతో కొట్టినట్లు పోలీసులకు ఫిర్యాదులు అందాయి. ఇరువర్గాలు పరస్పరం బెదిరింపులకు పాల్పడినట్లు ఫిర్యాదుల్లో పేర్కొన్నారు.

**పోలీసుల విధులకూ ఆటంకం**

గణేష్ నిమజ్జన బందోబస్తులో పోలీసులు నిమగ్నమై ఉన్న సమయంలోనే పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఘర్షణ చోటుచేసుకోవడం కలకలం రేపింది.



పరిస్థితిని అదుపు చేసేందుకు వెళ్లిన పోలీసు సిబ్బందిని ఇరువర్గాల వారు నెట్టివేయడంతో విధులకు ఆటంకం ఏర్పడింది. ఘటనపై అందిన ఫిర్యాదుల మేరకు పోలీసులు కేసులు నమోదు చేసి సంబంధిత వ్యక్తులను అరెస్టు చేశారు. అనంతరం న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనపై కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ మాట్లాడుతూ.. పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం, విధుల్లో ఉన్న పోలీసులను అడ్డుకోవడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తామని తెలిపారు. చట్టాన్ని అతిక్రమించే వారిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## శోభాయాత్రలో కొత్వాల సందడి..

**నృత్యాలతో ఆకట్టుకున్న డీసీఎంఎస్ మాజీ చైర్మన్**

*పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*

గణేష్ నిమజ్జనం సందర్భంగా పాల్వంచ పట్టణంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం రాత్రి నిర్వహించిన గణేష్ శోభాయాత్రలు ఉత్సాహభరితంగా సాగాయి. ఈ వేడుకల్లో డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. శోభాయాత్రల్లో పాల్గొన్న ఆయన ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ యువత, భక్తులను అలరించారు. బీసీఎం రోడ్డులో పాల్వంచ కా మహరాజ్ కమిటీ నాయకులు బేతంశెట్టి వెంకట్, బేతంశెట్టి విజయ్ సోదరులు, సంతోష్‌రెడ్డి (బబ్లూ) ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్రతో పాటు పాతపాల్వంచ ఆర్.టీ. కాలనీ నిర్వాహకులు ఫోటో బాబీ ఆధ్వర్యంలో జరిగిన శోభాయాత్రలోనూ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని నృత్యాలతో సందడి చేశారు. ఆయన సతీమణి, పాతపాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి కూడా శోభాయాత్రలో పాల్గొని నృత్యాలు చేస్తూ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కొత్వాల



శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గణనాథుడిని భక్తిశ్రద్ధలతో పూజించడం పూర్వజన్మ సుకృతమన్నారు. విఘ్నాలను తొలగించే గణేశుని ఆశీస్సులు సకల మానవాళికి శాంతి, సంతోషాలను అందించాలని ఆకాంక్షి ంచారు. గణేష్ ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. కార్యక్రమాల్లో కార్పొరేటర్ కొత్వాల విమలాదేవితో పాటు చింతా నాగరాజు, చిన్నపండు, మస్తాన్, సాగర్, బోగిని శ్రీను, బోగిని సందీప్, ఫోటో బాబీ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ దెబ్బకు దంతెలబోర ఎస్సీ కాలనీ విలవిల

**6 ఇళ్లు పూర్తిగా ధ్వంసం..**

**మరో 36 గృహాలకు నష్టం బాధితులను ఆదుకునేలా**

**ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం: కొత్వాల**

*పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*

తుఫాన్ బీభత్సానికి పాల్వంచ మండలం దంతెలబోర ఎస్సీ కాలనీ తీవ్రంగా నష్టపోయింది. ఇళ్లు కూలిపోవడంతో బాధిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు శుక్రవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి కాలనీలో పర్యటించారు. తుఫాన్ కారణంగా 6 ఇళ్లు పూర్తిగా కూలిపోగా.. మరో 36 గృహాలు పాక్షి కంగా దెబ్బతిన్నట్లు గుర్తించారు. బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి పరిస్థితిని పరిశీలించిన కొత్వాల.. నష్టపోయిన కుటుం బాలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం రెవెన్యూ, విద్యుత్, వ్యవసాయ శాఖల అధికారులతో మాట్లాడి నష్ట వివరాలు, తక్షణం చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. బెండతోటకు భారీ నష్టం తుఫాన్ ప్రభావంతో తీవ్రంగా దెబ్బతిన్న బెండతోటను వ్యవసాయ శాఖ అధికారి శంభోశంకర్తో కలిసి కొత్వాల పరిశీలించారు. పంట నష్టంతో పాటు నేలకొరిగిన చెట్లను పరిశీలించి రైతుల పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ.. దంతెలబోర ఎస్సీ కాలనీలో తుఫాన్ కారణంగా జరిగిన నష్టాన్ని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. పూర్తిగా, పాక్షి కంగా ఇళ్లు దెబ్బతిన్న కుటుంబాలకు ప్రభుత్వ పరంగా సహాయం అందేలా చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామన్నారు. పంటలు, చెట్లు దెబ్బతిన్న రైతులకు కూడా తగిన పరిహారం అందేలా అధికారులతో మాట్లాడతామని పేర్కొన్నారు. ఈ పర్యటనలో కాంగ్రెస్ నాయకులు జాలె జానకిరెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్నగౌడ్, సర్పంచ్ కందుల వెంకటరమణ, కార్యదర్శి అరుణతో పాటు గ్రామస్తులు బర్ల లక్షీ ్మదేవి, పొందు రమణ, శనగా బాయమ్మ, బర్ల వెంకటేశ్వర్లు, కందుల ప్రశాంత్, బర్ల బుచ్చమ్మ, కాటూరి రమేష్, తులసీరామ్, కారుమంచి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.








## 10లో నియోజకవర్గ టాపర్ పూజితకు రూ లక్ష నగదు పురస్కారం

*జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25:*

మండల పరిధిలోని పాపకొల్లు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కందుకూరి పూజిత పదవ తరగతి పరీక్షల్లో నియోజకవర్గ స్థాయిలో టాపర్‌గా నిలిచి అరుదైన ఘనత సాధించింది. ఆమె ప్రతిభను



గుర్తించిన శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ రూ లక్ష రూపాయలు నగదు పురస్కారాన్ని అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీరా సాహెబ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల చేతుల మీదుగా పూజిత ఈ నగదు పురస్కారాన్ని అందుకుంది. దీంతో పాపకొల్లు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని కష్టపడి చదివి నియోజకవర్గ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచడం పాఠశాలకు, మండలానికి గర్వకారణమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. విద్యార్థినికి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షి ంచారు.

## మహిళా కోలాట బృందం నడుమ గణనాథుడి నిమజ్జన శోభాయాత్ర

**శ్రీనగర్ ఐదో వీధిలో ఘనంగా పూజలు, అన్నదానం**

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*

శ్రీనగర్ కాలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. కాలనీలోని ఐదో వీధిలో ఏర్పాటు చేసిన శ్రీ లక్షీ ్మ గణపతి మండపంలో శుక్రవారం ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు



నిర్వహించారు. అనంతరం గణనాథుడిని నిమజ్జనానికి తరలించగా మహిళా కోలాట బృందం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొని కోలాట ప్రదర్శనలతో, భక్తిగీతాలతో గణనాథుడికి వీడ్కోలు పలికారు. మహిళల కోలాట నృత్యాలతో శ్రీనగర్ కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో స్థానిక ఐదో వార్డు సభ్యులు, మాజీ ఉపసర్పంచ్ లగడపాటి రమేష్‌చంద్, వట్టికొండ సాంబశివరావు, వీరాచారి, మురళి, రామకృష్ణ, ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పీఎం జీవన్ జ్యోతి భీమా యోజన పథకం చెక్కు అందజేత

*జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25:*

మండల పరిధిలోని దండుమిట్ట తండా గ్రామానికి చెందిన మాలోతు చంద్రు కుటుంబానికి ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం ద్వారా రూ 2 లక్షల భీమా చెక్కును శుక్రవారం అందజేశారు. తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ సతీష్ కుమార్, బీజేపీ మండల అధ్యక్షుడు భూక్యా రమేష్ కలిసి లబ్ధిదారుకు భీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు భూక్యా రమేష్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు అమలు చేస్తున్న సామాజిక భద్రతా పథకాలలో ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన ఎంతో ముఖ్యమైనదని అన్నారు. తక్కువ ప్రీమియంతో కుటుంబానికి రూ 2 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించే ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## వయోజన విద్య అభ్యాసకులకు పరీక్షా సామాగ్రి పంపిణీ



కామేపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :
తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం (ఉల్లాస్ ) లో భాగంగా విద్యాశాఖ హైదరాబాద్ వారి ప్రణాళిక ప్రకారం మహిళా సంఘాల సభ్యులు,వయోజన అభ్యాసకులకు అక్షరాస్యత బోధన కార్యక్రమం కొనసాగుతోంది.అట్టి కార్యక్రమంలో భాగంగా "అందరికీ చదువు - అందరికీ వెలుగు" అనే లక్ష్యంతో ఆదివారం వయో జన విద్య అభ్యాసకులకు పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు, ఇతర పరీక్షా సామాగ్రిని శుక్రవారం కామేపల్లి అజంతా మండల మహిళా సమాఖ్య ఆధ్వ ర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల మహిళా సమాఖ్య



అధ్యక్షురాలు కే.ఉష్మశ్రీ, ఏపీఎం ఎం.వెంకట రామారావు ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహణకు అవసర మైన సామాగ్రిని సంబంధిత సిబ్బందికి అందజేశారు. ఉల్లాస్ కార్యక్రమం కింద 17 వారాల పాటు అక్షరాభ్యాసం చేపించడం జరిగిందన్నారు.అభ్యాసకులకు ఈ పరీక్షలో మొత్తం 150 మార్కుల ప్రశ్నాపత్రం ఉంటుందని ఇందులో చదవడం, రాయడం, గణితం తదితర అంశాలపై అభ్యాసకుల విద్యా సామ ర్థ్యాన్ని పరీక్షించనున్నారు. మండలం లోని మొత్తం 24 గ్రామ పంచాయతీల పరిధిలో గ్రామ సమాఖ్యల ఆధ్వర్యంలో ఆయా ఉన్నత,ప్రాథమిక పాఠశాలల్లో వివోలు, వివోఏ ల సహకారంతో అభ్యాసకులకు పరీక్ష నిర్వహించనున్నారు. పరీక్ష సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో సీసీ లు చైతన్య, పుష్ప, నాగమణి, సరోజిని, ఉపేంద్ర, సుభద్ర, శోభతో పాటు వివో ఏలు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.వయోజనులకు అక్షరాస్యత అందించి, చదవడం,రాయడం,గణితంలో ప్రాథమిక నైపుణ్యాలను పెంపొందించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం అని ఏపీఎం వెంకట రామారావు తెలిపారు.

## భూముల సమగ్ర సర్వేను పరిశీలించిన ఎమ్మెల్యే



కొణిజర్ల సెప్టెంబర్ 25 ప్రభాత వార్త:
భూ వివాదాల పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల సమగ్ర సర్వేలో భాగంగా పైలెట్ ప్రాజెక్టులో భాగంగా మండల పరిధిలోని యాతం కుంట రెవెన్యూ పరిధిలో జరుగుతున్న భూముల డిజిటల్ సర్వేను స్థానిక వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాస్ నాయక్ శుక్రవారం పరిశీలించారు. యాదవ కుంట రెవెన్యూ గ్రామాన్ని ప్రభుత్వం భూముల డిజిటల్ సర్వే కోసం పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టింది. సర్వేను సందర్శించిన సర్వే తీరును పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లింగగూడెం సర్పంచ్ పందిళ్ళ వెంకటేశ్వర్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు సూరంపల్లి రామారావు సుడా చైర్మన్ పువాళ్ళ దుర్గ ప్రసాద్ మండల కాంగ్రెస్ నాయకులు చిరంజీవి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మా రోశయ్య అధికారులు పాల్గొన్నారు.

## ట్రైంరేటెడ్ ఖాళీలను భర్తీ చేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ట్రైంరేటెడ్ ఖాళీల భర్తీకి సర్క్యులర్ విడుదల చేయాలని, మూసివేసిన సింగరేణి పెట్రోల్ బంక్‌ను పునరుద్ధరించాలని టిబిజికెఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు కోరారు. ఆయన శుక్రవారం కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలో కార్పొరేట్ జియం (పర్సనల్, ఐఆర్ పీఎం) జి.వెంకట కిరణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు . ఏరియాలో పెట్రోల్ బంక్ నిలిపివేయడంతో కార్మికులు పట్టణానికి వెళ్లాల్సి వస్తోందని, నిలిచిపోయిన బ్యాక్‌లాగ్, చార్జర్ సేఫ్టీ ల్యాంప్ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే అర్ధాంతరంగా రద్దయిన సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ల వెబ్ కౌన్సెలింగ్‌ను పారదర్శకంగా నిర్వహించాలని, అర్హులైన జిఎ ట్రైనీలకు వెంటనే పదోన్నతి పత్రాలు జారీ చేయాలని వినతిపత్రం పేర్కొన్నట్లు స్పందించిన జీఎం (పర్సనల్ ) సమస్యల పరిష్కారానికి సానుకూలంగా హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జంగం రాజ్ కుమార్, సాంబార్ రాజశేఖర్ పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో గందరగోళం. అర్హుల ఓట్లు గల్లంతయ్యే పరిస్థితి?

(అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 25:



అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడంతో పాటు ఎలాంటి తప్పులు లేని పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందించడమే లక్ష్యంగా ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై అశ్వాపురం మండలంలో ఆందోళన వ్యక్తమవుతోంది. సర్ ప్రక్రియలో భాగంగా రూపొందుతున్న ఓటరు జాబితాలో పలువురు అర్హులైన ఓటర్ల పేర్లు కనిపించడం లేదని, మరికొన్ని చోట్ల ఓటర్ల వివరాల్లో తప్పులు ఉన్నాయని బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు భాగవతపు సతీష్ ఆరోపించారు.అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోతే వారి ఓటు హక్కుకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండాలని,ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రజాస్వామ్య హక్కని ప్రక్రియలో అర్హులైన వారి పేర్లు గల్లంతయ్యే పరిస్థితి ఏర్పడకుండా అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించాలని అని సతీష్ కోరారు. ఓటరు జాబితాలో పేరు లేకపోతే ఎన్నికల సమయంలో ఓటు వేసే అవకాశం ఉండదని, అందువల్ల ప్రతి కుటుంబం తమ పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో స్వయంగా పరిశీలించుకోవాలని ఆయన సూచించారు.పేర్లు లేకపోయినా,వివరాల్లో తప్పులు ఉన్నా వెంటనే సంబంధిత ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లి సవరణలు, అభ్యంతరాలు నమోదు చేసుకోవాలని కోరారు.ఎన్నికల సంఘం కూడా ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో పరిశీలించుకునేందుకు అధికారిక సేవలను అందుబాటులో ఉంచింది. ఈసిఐ ఓటర్ల సేవల ద్వారా ఓటరు జాబితాలో పేరు వెతకడం, వివరాల సవరణ, కొత్తగా నమోదు చేసుకోవడం,తొలగింపుపై అభ్యంతరాలు వంటి సేవలను పొందవచ్చని పేర్కొన్నారు.అర్హుడి ఓటు కూడా గల్లంతు కాకుండా చూడాలని, అర్హులందరికీ న్యాయం జరిగేలా,పూర్తి పారదర్శకతతో ఓటరు జాబితా రూపొందించాలని ఆయన పేర్కొన్నారు.

## 108 సిబ్బంది చొరవతో మహిళకు పునర్జీవం

అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 25:



మల్లెలమడుగు గ్రామానికి చెందిన బోడ వరలక్ష్మి అనారోగ్యానికి గురై అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన 108 సిబ్బంది ఈఎంటీ జీ. పుల్లయ్య, పైలెట్ జీ. రమేష్ చాకచక్యంగా వ్యవహరించి ఈ ఆర్ సి పి డాక్టర్ శివ ఆదేశాల మేరకు ప్రథమ చికిత్స అందజేసి సకాలంలో మెరుగైన వైద్య చికిత్స కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు.సకాలంలో స్పందించి వైద్యం అందించడంతో వరలక్ష్మి ప్రాణాపాయం నుంచి బయటపడింది. దీంతో 108 సిబ్బంది చూపిన చొరవ, సమయస్ఫూర్తిని కుటుంబ సభ్యులు, అభినందించారు.




## వరద ముంపు ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు పర్యట న

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25:



మణుగూరు మండలం సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని వరద ముంపు ప్రాంతాల్లో శుక్రవారం ప్రజాప్రతినిధులు విస్తృతంగా పర్యటించారు. గ్రామ పంచాయతీ పరిధిలోని అశోక్ నగర్, రాజీవ్ గాంధీ నగర్, వాగు మల్లారం, రిక్షా కాలనీ ఏరియాలలో వరద నీరు చేరిన ప్రాంతాలను సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజల నుంచి వరద సమస్యలను, తాగునీరు, పారిశుద్ధ్య లోపాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పంచాయతీ సిబ్బందిని రంగంలోకి దించి, డ్రైనేజీల పూడికతీత, బ్లీచింగ్ పౌడర్ పిచికారీ మరియు తాగునీటి సరఫరా వంటి పనులను సత్వరమే పూర్తి చేయించారు. బాధితులకు పంచాయతీ యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వేర్పుల నరేష్, వాంకుడోత్ నాగేంద్రబాబు, ఎదలపల్లి శారద, పంచాయతీ కార్యదర్శి జక్కుల అశోక్ కుమార్, పంచాయతీ సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల హాస్టల్‌లో హెల్త్ క్యాంపు



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25:
మణుగూరులోని ఎంజేపీటీబీసీ బాలికల హాస్టల్‌లో శుక్రవారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. మణుగూరు పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ ఉమాదేవి ఆధ్వర్యంలో విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు చేసి, తగిన వైద్య సలహాలు అందించారు. ఈ సందర్భంగా పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా పోషకాహార ప్రాముఖ్యతను వివరిస్తూ, కిశోర బాలికలు రక్తహీనతకు గురికాకుండా ఐరన్, ఫోలిక్ యాసిడ్ ఉన్న ఆహారాన్ని, పాలు, గుడ్లు, ఆకుకూరలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వ్యక్తిగత పరిశుభ్రత మరియు రేబిస్ నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. జంతువులు కరిచినా, గోకినా వెంటనే సమీప ఆసుపత్రికి వెళ్లి రేబిస్ వ్యాక్సిన్ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ డి. వరంగిణి, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ సత్తెమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ జానకి, హెల్త్ అసిస్టెంట్ రామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ పంట సర్వే పూర్తి చెయ్యాలి..

కొణిజర్ల సెప్టెంబర్ 25 ప్రభాత వార్త:
మండలంలో డిజిటల్ క్రాప్ సర్వేని త్వరితగతిన పూర్తి చేయాలని ఏడీఏ కరుణ శ్రీ పేర్కొన్నారు. రెడ్డిగూడెం గ్రామంలో జరుగుతున్న సర్వేను శుక్రవారం ఆమె పరిశీలించారు. ప్రతి ఒక్క రైతు పంట వివరాలను డిజిటల్ సర్వేలో నమోదు చేయించుకోవాలని పంట వివరాలు నమోదు చేయకపోతే పంట అమ్మే సమయంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది అన్నారు. రైతులు ప్రతిని సీసీఐకే అమ్ముకొని మద్దతు ధర పొందవచ్చని రైతులకు సూచించారు. గ్రామాలలో వున్న వాలంటీర్లు పంట నమోదు చేస్తేనే రైతులు పంట అమ్ముకొనే సమయంలో ఇబంది ఉండదని వాలింటర్స్ అందరు జాగ్రత్తగా పంట నమోదు చెయ్యాలని పేర్కొన్నారు. మండలంలో ఇప్పటికే మలువల్లి సింగరాయ పాలెం గ్రామాలలో పంట నమోదు పూర్తి అయ్యిందని మిగతా గ్రామాల వాలంటీర్స్ త్వరగా పూర్తి చెయ్యాలిని సూచించారు. ఈకార్యక్రమంలో మండలం వ్యవసాయ అధికారి డీ బాలాజీ ఏఈఓ సరిత వాలంటీర్ రామిరెడ్డి రైతులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి అత్యాపత్య పోటీలకు దమ్మపేట విద్యార్థులు ఎంపి క



**దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 25 ప్రభాత వార్త :**

మండల పరిధిలోని దమ్మపేట పీఎం శ్రీ, జడ్పీహెచ్ఎస్ నాగుపల్లి పాఠశాలలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి అత్యాపత్య పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల సిద్ధిపేటలో నిర్వహించిన అండర్-14 సబ్‌జూనియర్ అత్యాపత్య రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ ప్రతిభ ఆధారంగా అక్టోబర్ 2 నుంచి 4వ తేదీ వరకు హైదరాబాద్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులను జిల్లా యువజన, క్రీడల అధికారి పరంధామరెడ్డి తన క్యాబిన్‌లో అభినందించారు. జాతీయ స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మరిన్ని పతకాలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అత్యాపత్య కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు తాటి మల్లేశ్వరరావు, కార్యదర్శి బొబ్బిలి నాగశివాజీ, మాజీ ఎస్‌జీఎఫ్ కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## పామాయిల్ దిగుమతి సుంకం తగ్గింపును తీవ్రంగా ఖండిస్తున్నాం

### దేశీయ ఆయిల్‌పామ్ రైతులను రక్షించాలి..

### సుంకాన్ని 49 శాతానికి పెంచాలి

### పామాయిల్ రైతు సంఘం అధ్యక్షులు ఆలపాటి

**దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**



పామాయిల్‌పై ప్రాథమిక దిగుమతి సుంకాన్ని 10 శాతం నుంచి 5 శాతానికి తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని నేషనల్ ఆయిల్‌పామ్ ఫార్మర్స్ అసోసియేషన్‌తో పాటు తెలంగాణ రాష్ట్ర పామ్ ఆయిల్ రైతు సంఘం అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ తీవ్రంగా ఖండించాయి. ఈ నిర్ణయం దేశీయ ఆయిల్‌పామ్ రైతుల ప్రయోజనాలను దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయిల్‌పామ్ సాగు వ్యయం భారీగా పెరిగిన నేపథ్యంలో దిగుమతి సుంకం తగ్గించడం వల్ల విదేశీ పామాయిల్ చౌకగా దేశీయ మార్కెట్‌లోకి వచ్చే అవకాశం ఉందని, దీంతో రైతులకు గిట్టుబాటు ధర లభించక నష్టాలు ఎదురయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. దేశీయ వంటనూనెల ఉత్పత్తిని ప్రోత్సహించి, స్వయం సమృద్ధి సాధించాల్సిన సమయంలో దిగుమతులకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. ఇటీవల కేంద్ర వ్యవసాయ మంత్రి హైదరాబాద్ పర్యటన సందర్భంగా తెలంగాణ, పామాయిల్‌పై దిగుమతి సుంకం పెంచడంతో పాటు ఎఫ్.ఎఫ్.బి కు టన్నుకు రూ.25,000 కనీస మద్దతు ధర కల్పించాలని కోరిన విషయాన్ని వారు గుర్తుచేశారు. 202122లో ఉన్న 49 శాతం దిగుమతి సుంకాన్ని పునరుద్ధరించాలని, దేశీయ ఆయిల్‌పామ్ రైతులను విదేశీ పోటీ నుంచి రక్షించాలని, పెరిగిన సాగు వ్యయానికి అనుగుణంగా ఎఫ్.ఎఫ్.బి మద్దతు ధరను రూ.25,000కు పెంచాలని డిమాండ్ చేశారు. దేశీయ ఆయిల్‌పామ్ సాగు, వంటనూనెల ఉత్పత్తికి దీర్ఘకాలిక రక్షణ కల్పించే విధానాలను కేంద్రం అమలు చేయాలని కోరారు.

## గోళ్ళ వెంకటేశ్వర్లకు ఎమ్మెల్యే నివాళి

**వైరా సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త)**

వైరా మండలం సిరిపురం గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు గొల్ల వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మరణించాడు. వెంకటేశ్వర్లు మరణ వార్త తెలుసుకున్న వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సిరిపురం వెళ్లి వెంకటేశ్వర్లు భౌతిక గాయం వద్ద పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఓదార్చారు. వెంకటేశ్వర్లు కి నివాళులర్పించిన వారిలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మచ్చ బుజ్జి, మట్టూర్ వెంకటేశ్వరావు, దొడ్డ పుల్లయ్య, దాసరి దానియేలు, పమ్మి అశోక్, చెరుకూరి కిరణ్, మట్టూరి శీను, సిరిపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు కూరాకుల ప్రసాద్, వార్డు మెంబర్ మున్నా, మట్టూరి నాగేశ్వరరావు, గాలి శ్రీనివాసరావు, మొక్క గోపాలకృష్ణ, కూరాకుల గోపి, పుష్పావతి, జమీల్, మచ్చ వెంకటేశ్వరరావు, వార్డు మెంబర్ మున్నా తదితరులు ఉన్నారు

## తుఫాను బాధితులకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:**

భారీ తుఫాను వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను పంట పొలాలను అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ శుక్రవారం మండలంలోని జగ్గారం గ్రామపంచాయతీలో పర్యటించి పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా సుడిగాలి తీవ్రతకు నేలకొరిగిన ఆయిల్ ఫామ్ జీడిమామిడి తోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతుల



వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యం వల్ల రైతాంగానికి జరిగిన నష్టం అత్యంత విచారకరమన్నారు. రైతులు అధైర్యపడొద్దని పంట నష్టానికి సంబంధించిన నివేదికలను ప్రభుత్వానికి సమర్పించి బాధితులందరికీ ప్రభుత్వం నుంచి తగిన నష్టపరిహారం అందేలా తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే దెబ్బతిన్న రహదారులకు త్వరితగతిన మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వంకా జానకీ రామ్, ప్రజాప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దిగుమతి సుంకం తగ్గింపుతో పామాయిల్ రైతాంగంపై తీవ్ర ప్రభావం




**దమ్మపేట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం తాజాగా క్రూడ్ ఆయిల్ దిగుమతి సుంకం16.5 నుంచి 11 తగ్గించడం వల్ల పామాయిల్ రైతాంగంపై తీవ్ర ప్రభావం చూపుతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు. శుక్రవారం సిఐటియు కార్యాలయంలో అర్జున్ మాట్లాడుతూ కేంద్రంలో ఏ పాలకులు ఉన్న ప్రపంచ బ్యాంక్ షరుతలకు లోబడి పాలన కొనసాగించటం మూలంగానే వ్యవసాయ రంగం, కార్మిక రంగాలపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని అన్నారు. రాష్ట్రాలలో సైతం పాలక పార్టీలు సరళీకరణ విధానాలు అవలంబించడం వలన విదేశీ పెట్టుబడిదారులు అనుకూలంగా వ్యవసాయ చట్టాల్లో, కార్మిక చట్టాలు మార్పులు చేయటం వలన ఈ రంగాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని అన్నారు. దమ్మపేట అశ్వారావుపేట మండలాల్లో రైతులు ఎంతో కష్టపడి పామాయిల్ సాగు చేస్తున్నారని అన్నారు. ఈ సుంకాలు తగ్గింపు కారణంగా వ్యవసాయ ఉత్పత్తులు ఇబ్బడి ముంబడిగా దేశంలోకి తరలిరావడం వలన వాటి పోటీకి తట్టుకోలేక రైతాంగం విధిలేని పరిస్థితిలో ఆత్మహత్య చేసుకుంటున్నారని అన్నారు. పామాయిల్ రంగంలో కూడా దిగుమతి సుంకం అతి త్వరలోనే జీరోకి తీసుకు వస్తున్నారని పామాయిల్ రైతు రోడ్డున పడే పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలోసిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, నాయకులు సత్యవతి, రామకృష్ణ, జయ, ఈశ్వరమ్మ, విక్రమ్ బాబురావు తదితరులు పాల్గొన్నారు.




## కొడిశెలగూడెంలో క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించిన ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:**

కొడిశెలగూడెం గ్రామస్తుల విన్నపంపై అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శుక్రవారం క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి సాధ్యాసాధ్యాల పరిశీలన చేశారు. పంటపొలాల మీదుగా సీతారామ ప్రాజెక్ట్ లింక్ కెనాల్ కాలువ వెళ్లడం వల్ల కాలువ అవతలి వైపు ఉన్న తమ పొలాల్లోకి వెళ్లడానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున సమస్యను పరిష్కరించాలని కోరారు. రైతుల విజ్ఞప్తి మేరకు ప్రాజెక్ట్ ఉన్నతాధికారులతో కలిసి కొడిశెలగూడెం గ్రామంలో క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు. కెనాల్ ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించి బ్రిడ్జ నిర్మాణానికి ఉన్న సాధ్యాసాధ్యాలపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 10న పేటలో అండర్ 20 బాలికల కబడ్డీ పోటీలు



**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:**

అక్టోబర్ 10వ తేదీ నుంచి అక్టోబర్ 12వ తేదీ వరకు మూడు రోజుల పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేటలో జూనియర్ అండర్20 బాలికల కబడ్డీ పోటీల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈమేరకు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కబడ్డీ పోటీల కరపత్రాలను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆవిష్కరించారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో క్రీడా ప్రతిభకు కొదవలేదని, సరైన ప్రోత్సాహం లభిస్తే యువ క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించగలరనే ఉద్దేశంతో పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా యువతలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించడం, శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తిని పెంచడం వంటి అంశాలకు కబడ్డీ పోటీలు దోహదపడతాయని పేర్కొన్నారు. యువతకు క్రీడా అవకాశాలను అందించడంతో పాటు ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి భవిష్యత్‌లో మెరుగైన అవకాశాలు కల్పించేందుకు జిల్లా స్థాయి పోటీలు ఉపయోగపడతాయని క్రీడా సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రం, చిన్నంశెట్టి సత్యనారాయణ, తుమ్మ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## తడి,పొడి చెత్త ఏరివేత పై క్షేత్రస్థాయిలో అవగాహన

**కామేపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**

పారిశుద్ధ్యమే ప్రగతికి సోపానమని ఎంపీడీవో ధరావత్ సోంలాల్ అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని స్పష్టం చేశారు. పంచాయతీలలో శుక్రవారం ముమ్మరంగా సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సిబ్బంది భాగస్వామ్యంతో పారిశుద్ధ్య పనులు నిర్వహించారు.ట్టి పనులను ఎంపీడీవో ధరావత్ సోంలాల్, ఎం పి ఓ వివిఎస్ శాస్త్రి పర్యవేక్షించారు. సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని, తాజా ఆహార పదార్థాలను తీసుకోవాలని కోరారు. నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పంచాయతీలలో క్లోరినేషన్, తడి పొడి చెత్త సేకరణ, చెత్త సేకరణ పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

# వర్షాలకు నీటమునిగిన పత్తి..మిరప పంటలు

### .దిగుబడిపై రైతుల ఆందోళన.

**ఏన్కూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:**





మండలంలోని రైతులను వరుణుడు విడిచిపెట్టలేదు. కురుస్తున్న భారీ వర్షాలు అన్నదాతల కళ్లలో నీళ్లు తెప్పిస్తు న్నాయి. బంగాళాఖా తంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు మండలం లోని పలు గ్రా మాల్లో ప త్తి..మిరప పంటలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వ్యవసాయ పొలాల్లో పెద్దఎత్తున నీరు నిలిచిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పంటలు కీలక దశ లో ఉన్న సమ యంలో వర్షాలు కురుస్తుండటంతో దిగుబడిపై ప్రభావం పడుతుందని రైతులు ఆవేదన చెందుతు న్నారు.పొలాల్లో నిలిచిన నీరు :పత్తి..మిరప సాగు కోసం ఇప్పటికే విత్తనాలు.. ఎరువులు..పురుగుమందులు..కూలీలకు రైతులు భారీగా పెట్టు బ డులు పెట్టారు. ప్రస్తుతం పంటలు ఎదుగుతున్న దశలో ఉండగా వరుస వర్షాలు కురుస్తుండటంతో పొలాల్లో నీరు నిలిచిపోయింది.ముఖ్యంగా నీరు బయటకు వెళ్లేందుకు సరైన మార్గాలు లేక సాళ్ల మధ్య నీరు నిలిచి ఉండటంతో పంట మొదళ్ల వద్ద అధిక తేమ ఏర్పడుతోంది.దీంతో మొక్కలకు వేరుకుళ్లు..ఇతర తెగుళ్లు సోకే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.మరిన్ని వర్షాలు కురిస్తే నష్టం తప్పదని ఆందోళన :వర్షాలు మరికొన్ని గంటలు కొనసాగితే పంటలకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు.ఇ ప్పటికే కొన్ని ప్రాంతాల్లో పంటచేలు నీటమునిగాయని..నీరు ఎక్కువ కాలం నిలిచిపోతే మొక్కలు దెబ్బతిని..దిగు బడి తగ్గే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు.పంట చేతికి వచ్చే సమయంలో నష్టం జరిగితే పెట్టుబడులు కూడా తి రిగి వచ్చే పరిస్థితి ఉండదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పంటలను పరిశీలించాలని విజ్ఞప్తి :నీటముంపునకు గురైన పత్తి, మిరప పంటలను వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిస్థితిని అంచనా వేయాలని రైతులు కోరుతున్నారు.పొలాల్లో నిలిచిన నీటిని త్వరగా బయటకు పంపేందుకు చేపట్టాల్సిన చర్యలపై వ్యవసాయాధికారులు సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.అలాగే పంటలకు తెగుళ్లు సోకకుండా తీ సుకోవాల్సిన జాగ్రత్తలు..మందుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని కోరుతున్నారు.అవసరమైతే నష్టపోయిన పంటలను నమోదు చేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని రైతులు కోరుతున్నారు.ప్రధాన రహదారిపై నిలిచిన వర్షపు నీరు :మరోవైపు మండలంలోని ప్రధాన రహదారి వెంట సరైన సైడ్ డ్రైనేజీలు లేకపోవడంతో వర్షపు నీరు రోడ్డుపైనే నిలిచి పోతోంది.దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.రహదారిపై నీరు నిలవడంతో వాహనాల రాకపో కలకు అంతరాయం ఏర్పడటంతో పాటు ద్విచక్రవాహన దారులు ఇబ్బందులు పడ్డారు.ప్రధాన రహదారి వెంట డ్రైనే జీ వ్యవస్థను మెరుగుపరిచి వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.




## రైతుల హక్కులు పరిరక్షణ కోసం విశాల ఉద్యమం



**కామేపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**

రైతుల హక్కులు పరిరక్షణ కోసం విశాల ఉద్యమం కొనసాగుతోంది అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ అన్నారు. శుక్రవారం కామేపల్లి మండలం లోని అడవి మద్దులపల్లి,కెప్టెన్ బంజర గ్రామాల్లో జరిగిన రైతు సభలో బొంతు రాంబాబు, దుగ్గి కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం డిజిటలీకరణ పేరుతో అటవీ భూములు, అసైన్డ్ భూములు,పట్టా లేకుండా ఉన్న సాగు భూములకు డిజిటల్ పేరు తో గుర్తింపు లేకుండా చేయడం ద్వారా రైతుల హక్కులు నిరకారణ జరుగుతుంది అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం 22 ఎ జాబితాలో సాగు భూములు నమోదు చేసి రైతులకు హక్కులు లేకుండా చేస్తుంది అని అన్నారు.భూమి పై రైతులు హక్కులు పరిరక్షణ కోసం విశాల ఉద్యమం లో ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు.నల్గొండ జిల్లా కేంద్రంలో నవంబర్ 15 నుంచి 18 వరకు జరిగే అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సీని యర్ నాయకులు ఇంజం నాగభూషణం,అంబటి శ్రీనివాసరెడ్డి, బాదావత్ శ్రీనివాసరావు, రమేష్, సకినాల శ్రీనివాసరావు, అడఉపేందర్, మేడా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రోగి చెంతకే ప్రభుత్వ వైద్యం

### డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ.డాక్టర్ ప్రదీప్ బాబు.

**ఏన్కూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**



:ప్రభుత్వ వైద్యశాలలకు వచ్చే ప్రతి రోగికి సకాలంలో మెరుగైన వైద్యం అందించేలా వైద్యులు..సిబ్బంది సమయ పా లన పాటించాలని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రదీప్ బాబు సూచించారు. ఏనుకూ రులోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ను ఆయన సందర్శించారు. ఆసు పత్రిలోని రికార్డులను..మౌలిక సదుపాయాలను ఆ యన పరిశీలించారు. జాతీయ కార్యక్రమాల అమ లు..ఆసుపత్రి తనిఖీ..సిబ్బంది హాజరు.. రికార్డులు..మందుల అందుబాటులో అమలు తీరును పరిశీలిం చారు.ఆసుపత్రికి అవసరమైన పరికరాలను అందుబాటులో ఉన్నాయా..లేదా అని ఆసుపత్రి సిబ్బందిని ఆయన అడిగి తెలుసుకున్నారు.వైద్యం కోసం వచ్చిన రోగులతో ఆయన స్వయంగా మాట్లాడి అందుతున్న సేవలు.. వైద్యు ల అందుబాటు..సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలానుగుణంగా వచ్చే వ్యాధులు..డెంగ్యూ..మలేరియా వం టివి ప్రబల కుండా ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని సిబ్బందికి ఆయన దిశ నిర్దేశం చేశారు.ప్రజలకు ఆరో గ్యంపై అవగాహన కల్పించడంతోపాటు..సీజనల్ వ్యాధుల నివారణకు గ్రామాలలో క్రమం తప్పకుండా ఆరోగ్య శిబి రాలు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు నమ్మకమైన వైద్య సేవలు అందేలా ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని ఆయన సూచించారు.గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక శ్రద్ధతో మెరుగైన వైద్య సేవలు..అవసరమైన వైద్య సదుపాయాలు అందించాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నంద్యాల బాలకృష్ణ,ఆసుపత్రి సి బ్బంది పాల్గొన్నారు.

## ఏఐకేఎంఎస్ బహిరంగ సభను విజయవంతం చేయండి

**కామేపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**



అఖిల భారత రైతు కూలీ సంఘం( ఏఐకేఎంఎస్ ) 4వ,జాతీయ మహాసభలు ఈ నెల 28, 29, 30 తేదీలలో ఖ మ్మం లో జరుగుతున్నాయి. ఈ మహాసభల సందర్భంగా ఈనెల 28వ న జరిగే ప్రదర్శనబహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రదర్శన నిర్వహించడం జరిగింది.ఈ ప్రదర్శన కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడారు.అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా వ్యవసాయ రంగంలో నెలకొని ఉన్న రైతాంగ సమస్యల పరిష్కారం కోసం, వ్యవసాయ రంగాన్ని కాపాడండిదేశాన్ని రక్షించండి అనే నినాదంతో దున్నేవాడికే భూమి ప్రాతిపదికన జరుగుతున్న రైతాంగ పోరాటంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు, పాలకులు అనుసరిస్తున్న వ్యవసాయ, రైతాంగ వ్యతిరేక విధానాలను చర్చించుకుని భవిష్యత్తు కార్యక్రమాలను, భవిష్యత్తు పోరాటాలను నిర్దేశించుకోవడానికి పోరాటాల పోరుగడ్డ ఖమ్మం జిల్లాలో జరుగుతున్న 4వ, జాతీయ మహాసభలను ప్రజలు, రైతులు, రైతుకూలీలు, అన్ని వర్గాల శ్రేణులు పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.ఈనెల 28న జరుగు ప్రదర్శన బహిరంగ సభలో వేలాదిగా తరలివచ్చి పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం మండల అధ్యక్షుడు కోల అప్పారావు, నాయకులు కోలా దర్గయ్య, చిల్లా లక్ష్మయ్య, చల్ల వెంకన్న, తాళ్లపల్లి శైలజ, షేక్ ఖాసిం, గుండగాని జనార్ధన్, కోలా రాములు, రేగుల కందగిరి, లింగం పుల్లయ్య, బన్నీ తదితర రైతులు, పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక భౌతిక దాడులు

**కారేపల్లి,సెప్టెంబర్ 25: ప్రభాతవార్త**



ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటమి చవిచూసిన మాజీ సర్పంచ్ రామదాసు అనుచరులు సర్పంచ్ పై భౌతిక దాడులకు పాల్పడుతున్నారని అతనితో తన భర్త సర్పంచ్ హనుమంతరావు కు ప్రాణహాని ఉందని సింగరేణి మండల బజ్జాతండ సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు విజయలు ఆరోపించారు.మండల కేంద్రంలో గ్రామ పెద్దలతో సంయుక్తంగా శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సర్పంచుగా గెలిచినప్పటి నుండి ఏడాదికాలంగా తనకు ఇబ్బందులకు గురిచేసారని తను ఎదుర్కొంటున్న ఇబ్బందులను మీడియాకు వివరించారు. సర్పంచుగా తన గెలుపు,రాజకీయ విభేదాలు, గ్రామపంచాయతీ ప్రజల ఆదరణ నేపథ్యంలో తనపై ఒత్తిళ్లు,బెదిరింపులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.మాజీ సర్పంచ్ భర్త బానోత్ రాందాస్ తో పాటు అతని అనుచరులతో తనకు ప్రాణహాని ఉందని,ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగితే దానికి మాజీ సర్పంచ్ బానోత్ రామదాసు అనుచరులే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు.తనకు,తన కుటుంబ సభ్యులకు భద్రత కల్పించేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు.గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా అధికారులు,పోలీసులు స్పందించాలని విజ్ఞప్తి చేశారు.తనకు ఎదురవుతున్న పరిస్థితులపై సర్పంచ్ భార్య వాంకుడు విజయ పోలీస్ స్టేషన్లో, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఈ సమావేశంలో గ్రామస్తులు అజ్మీర్ హేమల నాయక్,అజ్మీర నరేన్, వాంకుడోత్ గన్యా,అజ్మీర రవి,అజ్మీర కిషోర్ నాయక్,శంకర్, అజ్మీర సామ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత యజమానికి 40వేల చెక్కు అందజే త

**కారేపల్లి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

టేకులగూడెం గ్రామంలోవిద్యుత్ షాక్ తో మరణించిన ఆవు యజమానికి 40 వేల రూపాయల చెక్కును వైరాడిఈ రమేష్ సర్పంచ్ గుమ్మడి సందీప్ శుక్రవారం అందజేశారు. మే 4వ తేదీన విద్యుత్ షాక్ తో చనిపోయిన ఆవు యజమానికి చెక్కు మంజూరు కావడంత తిమ్మరావుపేట సబ్ డివిజన్ కార్యాలయంలో గ్రామపంచాయతీ సర్పంచ్ గుమ్మడి సందీప్ ఆధ్వర్యంలో వైరా డిఈ రమేష్ గారు 40000 రూపాయల చెక్కును ఆవు యజమాని ముక్తి ప్రకాష్ కు అందజేశారు. ఈ సందర్భంగా రైతు ప్రకాష్ మాట్లాడుతూ త్వరగా మంజూరు చేసినందుకు సర్పంచ్ విద్యుత్ శాఖ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## మాదారంలో స్వచ్ఛత హీ సేవ విజయవంతం..

**కారేపల్లి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మాదారం గ్రామ పంచాయతీలో గణేష్ నిమజ్జనం కార్యక్రమాన్ని ప్రజల సహకారంతో ప్రశాంతంగా, సురక్షితంగా మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా విజయవంతంగా నిర్వహించడం జరిగిందని సర్పంచ్ ఉమా నరేష్ తెలియజేశారు. భక్తులు ప్రజలకు అవసరమైన సహకారం అందిస్తూ, పారిశుధ్యం, భద్రత పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది అన్నారు. స్వచ్ఛతా హీ సేవా 2026 కార్యక్రమంలో భాగంగానిమజ్జన ప్రదేశంలో మిగిలిపోయిన పూజాసామగ్రి, వ్యర్థాలు తదితరాలను తొలగించి పరిసరాలను శుభ్రపరచినట్లు తెలిపారు.చెరువు పరిసరాల్లో పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలుఇతర అనవసర వ్యర్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ విజయ్ కుమార్ ఇందిరమ్మ డైరెక్టర్ నరేష్ కుమార్ పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రభుత్వాసుపత్రులపై నమ్మకం పెంచుకోండి: మట్టా

## 14 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

సత్తుపల్లి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైద్య రంగానికి పేద కుటుంబాల వారికి ఎక్కువ నిధులు ఖర్చు చేస్తున్నారని, ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజ లు నమ్మకాన్ని పెంచుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ కోరారు. సత్తుపల్లి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సత్తుపల్లి పట్టణంతోపాటు మండలంలోని 35 మంది లబ్ధిదారులకు 13 లక్షల 84, వేల500 రూపాయలు విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతోమంది వివిధ రకాల వ్యాధులు బారినబడి ప్రైవేటు వైద్యశాలలో వైద్యం చేయించుకొని ముఖ్యమంత్రి సహాయ నిధి కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మూడు నెలల తిరగకముందే ఈ పథకం కింద నిధులు మంజూరుచేయిస్తున్నామని ఎమ్మెల్యే గుర్తు



చేశారు. ప్రైవేటు వైద్యశాలలో అత్యధిక నిధులు ఖర్చు చేసే కన్నా ప్రభుత్వ వైద్యశాలైన నిమ్స్, ఉస్మానియా, కిమ్స్ లలో, వైద్యం చేయించుకుంటే ప్రభుత్వం ద్వారా ఫ్రీగా వైద్య సేవల అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లోవైద్యం సకాలంలో అందదని అపోహలకు తావు లేకుండా ఇందిరమ్మ పాలనలో ఎమర్జెన్సీ గా వైద్యశాలలో వైద్యం అందిస్తున్నారని ఈఅవకాశాన్ని ప్రజలు ప్రభుత్వ వైద్యశాలల్లో ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. నిమ్స్ లో కిడ్నీ మార్పిడి కోసం ఎన్ఓసీ పెట్టుకున్న వ్యక్తికి నాలుగో విడతలుగా 12 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి ద్వారా ప్రభుత్వం అందజేయడం జరిగిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పేద ప్రజలకు అందిస్తున్న ఈ ప్రభుత్వాన్ని మీరందరూఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. ఎన్నో సమస్యలు ప్రభుత్వం దృష్టికి అసెంబ్లీ ద్వారా తీసుకెళ్లామని ఆశతో వెళ్లినప్పటికీ బిఆర్ఎస్ నాయకులు చేసిన గందరగోళానికి అసెంబ్లీలో ఎక్కువ సమస్యలువివరించలేకపోయామని, అయినప్పటికీ సగం సమస్యలు తెలియజేశానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ తెలిపారు. ఈ సమావేశంలో టీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమలపాషా, డిసిసిబి డైరెక్టర్ వల్లగుండ్ల కృష్ణయ్య, మండల, పట్టణ, పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, గాదె చెన్నారావు,నారాయణపురం ఉప సర్పంచ్ తుంబూరు తిరుమలరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమలపాషా, బొంతు వేణు, కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు, జగన్నాథం శీను, బండారు శరత్, వీరివాడ అవర్ల నాగభూషణం, సిపిఐ నాయకులు దండు ఆదినారాయణ, తదితరులుతోపాటు లబ్ధిదారులు హాజరైన వారిలో ఉన్నారు.

# ఐఎన్టీయూసీ నూతన అసిస్టెంట్ పిట్ సెక్రటరీల నియామకం...

## . అధికారులకు పరిచయం చేసిన ఏరియా ఉపాధ్యక్షులు...

. సత్తుపల్లి సెప్టెంబర్ 25 ప్రభాత వా ర్త

సెక్రటరీ జనరల్, మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు ఛైర్మన్ డా. జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఐఎన్టీయూసీ యూనియన్‌ను మరింత బలోపేతం చేసే దిశగా సత్తుపల్లి ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జేవీఆర్ ఓసీలో నూతనంగా నియమితులైన అసిస్టెంట్ పిట్ సెక్రటరీలను



శుక్రవారం అధికారులకు పరిచయం చేశారు.జేవీఆర్ ఓసీ పిట్ సెక్రటరీ సీతారామరాజు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో నూతనంగా నియమితులైన అసిస్టెంట్ పిట్ సెక్రటరీలను జేవీఆర్ ఓసీ ఎస్ఓఎం బెజ్జంకి రాజేశ్వరరావుకు పరిచయం చేయడం జరిగింది.నూతనంగా నియమితులైన అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు: కె. శ్రీధర్ ఈపీ ఆపరేటర్, ఆర్/డి.జగదీష్ మరాటి సీనియర్ మైనింగ్ సర్దార్, ఆర్/డి.ఎ.వి. రెడ్డి ఈపీ ఆపరేటర్, ఆర్/ఎ.ఎం. సందీప్ఈపీ ఆపరేటర్, ఆర్/బి, సి. హెచ్. రాంప్రసాద్, ఈపీ ఆపరేటర్, ఆర్/సి,వీరిని అసిస్టెంట్ పిట్ సెక్రటరీలుగా నియమిస్తూ జేవీఆర్ ఓసీ ఎస్ఓఎం బెజ్జంకి రాజేశ్వరరావుకు పరిచయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ మురళీకృష్ణ, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే రాగమయి

పెనుబల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవా ర్త

మండల పరిధిలోని ఉప్పల చిలకలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాల, కళాశాలను శుక్రవారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి విద్యార్థినులతో ఆప్యాయంగా మమేకమై, వారితో కొంతసేపు గడిపారు. హాస్టల్ గదులు, తరగతి గదులు, హాస్టల్ ప్రాంగణాన్ని పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజనం మెనూ ప్రకారం అందుతున్నదా? ఆహారం నాణ్యత ఎలా ఉంది? అనే అంశాలను స్వయంగా పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థినుల మధ్య



కూర్చొని కొంతసేపు పాఠాలు విన్న ఎమ్మెల్యే ఉపాధ్యాయురాలిగా మారి విద్యార్థినులతో ప్రశ్నలు అడిగి, వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. డిజిటల్ తరగతులను విద్యార్థినులతో కలిసి వీక్షిస్తూ, వారి అభ్యసన సామర్థ్యాన్ని తెలుసుకునేందుకు వారితోనే తరగతి చెప్పించారు. హాస్టల్ ప్రాంగణంలో చెత్త పేరుకుపోకుండా, నీరు నిల్వ ఉండకుండా పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందేలా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థినులు పుడ్ మరియు కాస్మొటిక్ చార్జీలను పెంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థినులు బాగా చదువుకుని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థిని ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని, జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ప్రోత్సహించారు.

# ఒత్తిడి తగ్గించాలంటూ ఎస్జీటీల నిరసన

కల్లూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవా ర్త

ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ పేరిట ప్రాథమిక పాఠశాలల్లోని సెకండరీ గ్రేడ్ టీచర్లపై పని ఒత్తిడి పెంచే చర్యలు విరమించుకోవాలని,జీఓ 25ను సవరించి తరగతికి ఒక టీచర్‌ను కేటాయించాలని జగిత్యాల జిల్లా చిల్వకోడూరు పాఠశాల ఉపాధ్యాయుడు ప్రశాంత్ కాంప్లెక్స్ సమావేశం సందర్భంగా తీవ్ర ఒత్తిడికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన నేపథ్యంలో సేవ్ ప్రైమరీ టీచర్ సేవ్ ప్రైమరీ స్కూల్ పేరిట శుక్రవారం మన మండలంలోని కల్లూరు బాలికోన్నత పాఠశాల కాంప్లెక్స్



పరిధిలోని ఎస్జిటి ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. బోధనేతర పనులు తగ్గించాలని వారు డిమాండ్ చేశారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

పెనుబల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవా ర్త మండల పరిధి లోని రామచంద్రరావు బంజరలోని సానిక వెంకటేశ్వర్లు ఇల్లు గురువారం అర్ధ రాత్రి కాలిపోయింది. కొత్త ఇల్లు నిర్మించుకునేందుకు కలప తో కిటికీలు, దర్వాజాలు తయారు చేయించి సిద్ధంగా కాలిపోయిన ఇంట్లో నిల్వ ఉన్నాయి. జరిగిన అగ్ని ప్రమాదంలో కాలిపోయాయని బాధితుడు తెలిపాడు. అవి కాకుండా ఇంట్లో ఉన్న అన్ని సామాన్లు కాలిపోయాయని, ఆస్తి నష్టం నాలుగు లక్షల రూపాయల వరకు ఉంటుందని వాపోయాడు.

# సీనియర్ జర్నలిస్ట్ ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



కల్లూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవా ర్త

ఓ దినపత్రికలో విలేకరిగా పనిచేస్తున్న కల్లూరు పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ గంగుల గోపి నీ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఆయన ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. గోపి ఇటీవల తన కుడికాలి కి హైదరాబాదులో శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు. సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఆయన గృహానికి వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో నాయకులు లక్కినేని కృష్ణ, కాటేపల్లి కిరణ్, పెద్ద బోయిన శ్రీను, ఏనుగు సత్యం బాబు, పాపబత్తిని నగేష్, బైర్ల కాంతారావు, తురాబల్లి, తోట సుబ్బారావు, అల్లకుంట నరసింహారావు, భరత్, కుంచాల వీరయ్య, పుల్లా చారి తదితరులు పాల్గొన్నారు.

# పలుచోట్ల గండిపడిన ఆయకట్టు రోడ్డు

కల్లూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవా ర్త

కల్లూరు మండల పరిధిలోని రావికంపాడు నుండి బస్వాపురం మేజర్ ఎన్ ఎస్ కెనాల్ వరకు ఉన్న



ఆయకట్టు రోడ్డు గత మూడు రోజులుగా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు రోడ్డుకు పలుచోట్ల గండిపడి రైతులు నడవటానికి వీలు లేకుండా ఉన్న రోడ్డు ఈ రోడ్డు కింద 500 ఎకరాల ఆయకట్టు రైతులు ప్రతిరోజు వ్యవసాయ పనులకు ఈ రోడ్డు గుండానే వెళ్ళవలసి వస్తుంది.

# పెద్ద చెరువు అలుగు ప్రాంతాన్ని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



కల్లూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవా ర్త

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో కల్లూరు పెద్ద చెరువు అలుగు ప్రాంతాన్ని మున్సిపల్ కమిషనర్ జి. సాయికృష్ణారెడ్డి శుక్రవారం పరిశీలించారు. భారీ వర్షాల కారణంగా చెరువులోకి వస్తున్న నీటి ప్రవాహం, అలుగు ఉధృతిని ఆయన పరిశీలించి, క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బందికి పలు కీలక సలహాలు, సూచనలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపాలిటీ 15వ వార్డు కౌన్సిలర్ యాస నాగమణి శ్రీకాంత్, ఇతర మున్సిపల్ సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అఖిల భారత కిసాన్ జాతీయ మహాసభలను విస్తృతంగా ప్రచారం చేయండి

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

: ఈనెల 15వ తేదీ నుంచి 18వ తేదీ వరకు నల్లగొండ జిల్లాలో జరిగే అఖిలభారత కిసాన్ సభ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ విస్తృత ప్రచారం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం నేలకొండపల్లి లోని రావెళ్ల సత్యనారాయణ భవన్ నందు తెలంగాణ రైతు సంఘం మండల జనరల్ బాడీ సమావేశం సంఘం అధ్యక్షుడు ఇంటూరి అశోక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ పాలేరు డివిజన్ వ్యాప్తంగా కిసాన్ సభ జాతీయ మహాసభలు జయప్రదం చేసే విధంగా ప్రచారం చేయాలని అని చెప్పారు. ఈ మహాసభకు అఖిల భారత కిసాన్ సభ జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు పాల్గొంటారన్నారు. మహాసభ ప్రారంభం రోజు లక్షలాది మందితో భారీ



బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం మూడు రోజుల పాటు దేశవ్యాప్తంగా రైతాంగ సమస్యలపై అనుభవజ్ఞులైన రైతు ప్రతినిధులతో మహాసభ కొనసాగుతుందన్నారు. ఈ మహాసభలో దేశవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యచరణను రూపొందించడం జరుగుతుందన్నారు. మహాసభల జయప్రదం కోరుతూ పాలేరు డివిజన్ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఇంటికోమనిషి ఊరికొక బస్సు చొప్పున వేలాదిగా తరలించేందుకు రైతు సంఘం నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. అందులో భాగంగా ఇంటింటికి కరపత్రాల పంపిణీ, వేలాది మంది రైతులతో ట్రాక్టర్ల ర్యాలీ, మోటార్ సైకిల్ ర్యాలీ, మండల స్థాయి సెమినార్లు నిర్వహణ, అన్ని గ్రామాలలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలు వంటి కార్యక్రమాలతో విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. అని చెప్పారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం పాలేరు డివిజన్ అధ్యక్షుడు బిక్కసాని గంగాధర్, మండల కార్యదర్శి రచ్చ నరసింహారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే.వి.రామిరెడ్డి, మోటాపురం, అనాసాగరం గ్రామ సర్పంచులు ఏలూరి రామారావు, బొడ్డు రాంబాబు, సిఐటియు మండల కార్యదర్శి పగిడికత్తుల నాగేశ్వరరావు, నాయకులు మందడి కోదండ రామారావు, దండా సూర్యనారాయణ, ఎడ్ల తిరుపతిరావు, మారుతి కొండలరావు, ఎలమద్ది లెనిన్, పొన్నం శివరాజు, భూక్య కృష్ణ, ఎల్లయ్య, గుగులోతు వీరునాయక్, గుడవర్తి వెంకటేశ్వర్లు, గురజాల వెంకటేశ్వర్లు, పెద్దిరాజు నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ధ్యేయం

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:**

దేశం లోని నిరుపేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని బిజెపి జిల్లా నాయకులు, ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫ్రంట్ జాతీయ కోర్ కమిటీ సభ్యుడు ఇంగువ రామకృష్ణ వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి నందు మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో భారతీయ జన సంఘ్ సిద్ధాంతకర్త ఏకాత్మత మానవతావాది ప్రతిపాదకులు, సమాజంలో చివరి వ్యక్తి వరకు అన్ని అభివృద్ధి



ఫలాలు అందాలనే అంత్యోదయ స్ఫూర్తితో దేశానికి నిర్దేశం చేసిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటం కు బిజెపి జిల్లా నాయకులు, ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫ్రంట్ జాతీయ కోర్ కమిటీ సభ్యుడు ఇంగువ రామకృష్ణ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రపంచ దేశాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశ్వగురుగా ఎదిగారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్. షరీఫుద్దీన్, బిజెపి మండల నాయకులు మల్లెబోయిన గోవిందరావు, పురాణం దివాకర్, భాజా రామకృష్ణ, నున్న వెంకయ్య, సూరేపల్లి జ్ఞానరత్నం, రావెళ్ల మురళి, పిట్టల సూరిబాబు, అనసూయమ్మ, ధరావత్ వీరు నాయక్, ఏపూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసమే భూ సర్వే

**ప్రవేట్ వ్యక్తుల మధ్య పంచాయతీలో తలదూర్చం**

**వరి పొలాల గట్ల పై నడుస్తూ రైతులకు అవగాహన కల్పించిన కలెక్టర్**

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:**





భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసమే భూ సర్వే నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్. వెల్లడించారు. శుక్రవారం కొంగర గ్రామంలో జరుగుతున్న భూ సర్వే ను ఆయన పరిశీలించారు. వరి పొలాల బురదలో గట్ల పై నడుస్తూ రైతుల వద్దకు వెళ్లి సర్వే పై ఆయన అవగాహన కల్పించారు. రైతులు అడిగిన పలు సందేహాలకు, అనుమానాలకు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్. మాట్లాడుతూ భూ సర్వే లో భూవివాదాలకు చెక్ పడుతుందన్నారు. . భూమి ఎంత ఉందో అంతే లెక్క అన్నారు. సర్వేకు భూమే ప్రమాణికం అన్నారు. ఈ సర్వే వలన వెయ్యిళ్లే వరకు కూడ లెక్క మారదన్నారు. రైతులకు మ్యాప్ పట్టాలు అందిస్తామన్నారు. ప్రవేట్ వ్యక్తుల మధ్య పంచాయతీ లో అధికారులు తలదూర్చమని పేర్కొన్నారు. ఏదైనా ఉంటే వారే సమన్వయం చేసుకుని పరిష్కారం చేసుకోవాలని సూచించారు. భూమిని బట్టి సర్వే జరుగుతుందని అన్నారు. సర్వే సమయంలో ప్రతీ రైతు ఉండాలని చెప్పారు. సర్వే పూర్తిగా రైతుల సమక్షంలో జరుగుతుందన్నారు. రైతులకు నోటీసులు ఇవ్వనున్నట్లు తెలిపారు. రోవర్, ట్యాబ్ తదితర ఆధునిక సాంకేతిక పరికరాలతో డిజిటల్ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వేలో సెంటు భూమి కూడ తప్పులు జరగదన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ పరాస్ కూమార్, సర్వేయర్ ఏడీ రాజేందర్, నేలకొండపల్లి తహశీల్దార్ పి.రాంప్రసాద్, మండల రెవేన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూధనరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఐ కేఎంఎస్ మహాసభలను జయప్రదంచేయండి.

**తిరుమలయపాలెం సెప్టెంబర్ 25.**

తిరుమలాయపాలెం మండలంలో అఖిల భారత రైతు కూలి సన్ఘం నాల్గవ జాతీయ మహాసభను జయప్రదం కోరుతూ బచ్చోడు, రాజారం, పైనంపల్లి , జూపెడ, కాకరవాయి , రఘునాధపాలెం హస్నాబాద్, బంధం పల్లి,బీరోలు, ఎలువారిగూడెం ధమ్మాయి గూడెం , పిండిప్రోలు తిరుమలాయపాలెం, కేశవాపు రం, తిప్పారెడ్డిగూడెం పాతర్లపాడు, జింకలగూడెం తదితర గ్రామాలలో దాదాపు 60 మోటార్ సైకిల్స్ తో విస్తృతంగా ప్రచారం



చేయటం జరిగింది ఈ సందర్భంగా అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర నాయకులు మందుల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సెప్టెంబర్ 28న సోమవారం ఖమ్మం పట్టణం లోని పెవిలియన్ గ్రౌండ్ నుండి డిగ్రీ కాలేజ్ మైదానం వరకు భారీ ప్రదర్శన అనంతరం బహిరంగ సభ జరుగుతుందని ఆ బహిరంగ సభను మండల ప్రజలు వేలాది మందితో పాల్గొని సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గొర్రెపాటి రమేష్ అఖిల భారత రైతు కూలీ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు వీరస్వామి, అచ్చ ఉప్పలయ్య నాయకులు నాగయ్య, బ్రహ్మాచారి,పట్టాభి,షబ్బీర్,మాగి లక్ష్మణ్, రాకేష్,వీరన్న దాదాపు 100 మంది కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు.




# చెరువులను పరిశీలించిన నీటిపారుదల శాఖ డీఈఈ



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:**

నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాల లోని చెరువులను శుక్రవారం నీటిపారుదల శాఖ డీఈఈ పొట్టయ్య సందర్శించి పరిశీలించారు. ముజ్జిగూడెం గ్రామం వద్ద గల బాలసముద్రం చెరువు, చెరువు మాధారం చెరువు, అనాసాగారాం, నేలకొండపల్లి లోని కట్టలమ్మ చెరువు, నాచేపల్లి, రాయగూడెం ఎత్తిపోతుల పధకం ల ఆయన పరిశీలించారు. చెరువుల లోని నీటి మట్టం పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఈఈ పొట్టయ్య మాట్లాడుతూ చెరువుమాధారం చెరువు పూర్తి స్థాయి లో నిండిందన్నారు. 7.2 అడుగులకు గాను ప్రస్తుతం 8.2 అడుగులకు చేరిందన్నారు. దీంతో డీవీఆర్ కెనాల్ కు 600 క్యూసెకుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ జేఈ లు మధీనా, యం. రుత్విన్ రెడ్డి, కె.దీక్షిత తదితరులు పాల్గొన్నారు.

# పాలేరుకు పోటెత్తిన వరద...

**పాలేరు గేట్లను సందర్శించి, అధికారులను అప్రమత్తం చేసిన కలెక్టర్**

**కూసుమంచి, సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త ) :**





గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో జిల్లా వ్యాప్తంగా అన్ని చెరువుల్లో 25 నుంచి 30 శాతం వరకు నీరు చేరినట్లు ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. తెలిపారు. అలాగే ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు పాలేరు జలాశయానికి భారీ వరద వస్తున్నందున అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. శుక్రవారం ఆయన ఐబీ ఎస్ఈ మంగళంపూడి వెంకటేశ్వర్లుతో కలిసి పాలేరు జలాశయాన్ని పరిశీలించారు. జలాశయానికి చేరుతున్న వరద ఉధృతిని, నీటి మట్టాన్ని





పరిశీలించారు. ప్రస్తుతం ఎగువ ప్రాంతాల నుంచి పాలేరు జలాశయానికి సుమారు 13 వేల క్యూసెక్కుల వరద నీరు వస్తోందని కలెక్టర్ తెలిపారు. గురువారం రాత్రి జలాశయం అలుగు పారే పరిస్థితికి చేరుకోవడంతో నీరు వృథాగా వెళ్లకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. జలాశయం ఎడమ కాలువ, చిన్న కాలువలకు నీటిని విడుదల చేయడంతో పాటు మిషన్ భగీరథ, నర్సింహులగూడెం లిఫ్టులను కూడా ఆన్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జలాశయానికి వస్తున్న వరద నీటిని ఒడిసి పట్టుకుని జిల్లాలోని అన్ని చెరువులను నింపుతున్నామని అన్నారు. జలాశయంలో నీటి మట్టాన్ని 22 అడుగుల వరకు ఉంచి, ఆ మేరకు నీటిని విడుదల చేస్తూ చెరువులను నింపుతామని తెలిపారు. ప్రస్తుతం నిల్వ ఉన్న నీరు తాగునీటి అవసరాలకు డిసెంబర్ వరకు సరిపోతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లా ఆరెంజ్ జోన్‌లో ఉందని, రేపటికి ఎల్లో జోన్‌లోకి వచ్చే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. అప్పటి వరకు జిల్లాలోని అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

# సత్తుపల్లి" ట్రంకు పనులపై"మంత్రులు ఉత్తంకుమార్‌రెడ్డి, తుమ్మల, విస్తృతస్థాయి సమావేశం

**ట్రంక్ ప్యాకేజీలు 9, 10, 11, 12, వేగవంతంగా పూర్తి చేయాలి**

**9 ,10, ప్యాకేజీలు పూర్తి చేసి అక్టోబర్ నెల చివరి నాటికి నీళ్లు ఇవ్వాలి**

**11, 12 ప్యాకేజీలు 2027 మేనాటికి పూర్తి చేయాలి**

**జూలూరుపాడు టన్నేల్ పనులువెంటనేప్రారంభించండి**

**ఎస్ ఆర్ ఎల్ఐపి కాలువల పరిధిలో సోలార్ విద్యుత్ వినియోగంపరిశీలించండి**



**సత్తుపల్లి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు ఎత్తిపోతల పథకం ద్వారా సత్తుపల్లి ట్రంకు ద్వారా సత్తుపల్లి ప్రాంతానికి సాగునీరు అందించాలని 9, 10, 11, 12 ,ప్యాకేజీలు వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డిని కోరారు. శుక్రవారం సెక్రటేరియట్ లోమంత్రి ఛాంబర్లో నీటిపారుదల శాఖ ఇంజనీర్లు, ఏజెన్సీలతో, మంత్రులు ఉత్తమ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లు సత్తుపల్లి ట్రంకు తీరుపై విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. సత్తుపల్లి ట్రంకు ద్వారా 115 కిలోమీటర్ల పొడవున నిర్మించే ఈ ప్రధాన కాలువ కు 1300 కోట్ల రూపాయలు హెచ్చించనున్నారు. ఇప్పటికే 750 కోట్ల రూపాయలు ఖర్చు చేయగా ఈ ట్రంకు ద్వారా లక్ష 50 వేల ఎకరాలుకు రైతులకు సాగునీరు అందించేందుకు ఇంజనీర్లు ప్రణాళిక సిద్ధం చేశారు. సత్తుపల్లి ప్రాంతంలో సీతారామ ప్రాజెక్టు పనుల పురోగతి, భూసేకరణ సమస్యలు, పెండింగ్ సమస్యలపై సంబంధిత అధికారులతో మంత్రులు చర్చించడం జరిగింది. సత్తుపల్లి ట్రంకు ద్వారా బేతుపల్లి రిజర్వాయర్ కు అనుకున్న గడువులోగా గోదావరి జలాలు అందించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరావు సూచించారు. భూసేకరణకు సంబంధించి సమస్యలను పరిష్కరించి, పనులకు అవసరమైన భూమిని అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అలాగే 9, 10, ప్యాకేజీలో మిగిలిపోయిన పనులను అక్టోబర్ 2026 చివరి నాటికి పూర్తి చేసి సత్తుపల్లి ట్రంకు కు గోదావరి జలాలు అందించాలని మంత్రి అధికారుల ను ఆదేశించారు. మిగిలిన 11, 12, ప్యాకేజీలను 2027 మే నాటికి పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ కుమార్‌రెడ్డి అధికారులను, సంబంధిత ఏజెన్సీల ను కోరారు. ఈ ప్యాకేజీలకు సంబంధించిన పెండింగ్ బిల్లులు ప్రాధాన్యత క్రమంలో చెల్లించనున్నట్లు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు.అశ్వరావుపేట డిస్ట్రిబ్యూటర్లకు పైప్లైన్ ఇరిగేషన్ నెట్వర్క్....అశ్వరావుపేట నియోజకవర్గంలో ప్రతిపాదించిన డిస్ట్రిబ్యూటరీ ప్యాకేజీలు 7, 8,ను సాంప్రదాయ ఓపెన్ కెనాల్ విధానంలో చేపడితే పెద్ద ఎత్తున దాదాపు 2,500 ఎకరాలు భూసేకరణ చేయాల్సి వస్తుందని మంత్రి తుమ్మల వివరించారు. ఈ నియోజకవర్గంలో ఆయిల్ ఫామ్ తో పాటు ఇతర వాణిజ్య పంటల సాగు విస్తృతంగా జరుగుతున్నందున రైతుల భూములు సాధ్యమైనంత వరకు కాపాడుతూ, భూసేకరణ భారాన్ని తగ్గించేందుకు డిస్ట్రిబ్యూటరీ ప్యాకేజీలు 7 ,8,ను పైపులైను ఇరిగేషన్ నెట్వర్క్ విధానంలో చేపట్టే అవకాశాన్ని పరిశీలించాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని తుమ్మల కోరారు. మంత్రి తుమ్మల సూచనలకు సానుకూలంగా స్పందించిన ఉత్తమ కుమార్ రెడ్డి పైప్ లైన్ ఇరిగేషన్ నెట్వర్కు సంబంధించిన అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జూలూరుపాడు టన్నల్ పనులపై ప్రత్యేక దృష్టి... సీతారామ ఎత్తిపోతల పథకంలోని జూలూరుపాడు టన్నేల్ పనులు పై కూడా మంత్రి తుమ్మల ప్రత్యేక దృష్టి సారిం చారు, జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామ పరిధిలో సుమారు 155 ఎకరాలకు సంబంధించిన భూ సేకరణ సమస్యలను తక్షణమే పరిష్కరించి పెండింగ్లో ఉన్న జూలూరుపాడు టన్నెల్ పనులను వెంటనే ప్రారంభించాలని తుమ్మల, మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డిని కోరారు. అదేవిధంగా జూలూరుపాడు టన్నెల్ పనులు చేపట్టాల్సిన సంబంధిత ఏజెన్సీ ప్రతినిధులు అవసరమైన యంత్రాలు సిబ్బంది ఇతర పనులను తక్షణమే సమీకరించి పనులను పూర్తిస్థాయిలో వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. పనులు పురోగతిని స్వయంగా పరిశీలించేందుకు వారంలోపు జూలూరుపాడు ప్రాంతాన్ని వ్యక్తిగతంగా సందర్శించనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల తెలిపారు.ఎస్ ఆర్ ఎల్ ఐ పి కాలువల పరిధిలో సోలార్ విద్యుత్ వినియోగం పై పరిశీలన

సీతారామ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టు కాలవల పరిధిలో అందుబాటులో ఉన్న భూమిని వినియోగిం చుకొని సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసి వాటి ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తును ప్రాజెక్టు పంప్ హౌస్ లకు వినియోగించే అవకాశం పై సమావేశంలో మంత్రులు చర్చించారు. దీంతో పంప్ హౌస్ లో విద్యుత్ అవసరాలను కొంతమేర సోలార్ విద్యుత్తు ద్వారా తీర్చడంతోపాటు ప్రాజెక్టు నిర్వహణలో విద్యుత్ వ్యయం ను తగ్గించే అవకాశాలను పరిశీలించాలని మంత్రి తుమ్మల సూచించారు. ఈ అంశంపై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి వెంటనే కన్సల్టెంట్ను పంపించిసాధ్యాసాధ్యాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని వివరించారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులకు సాగునీటి అందించే లక్ష్యం తోటే సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి ఖమ్మం ప్రాంతంలోని రైతులకు సాగునీటి సౌకర్యాన్ని విస్తరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తుమ్మల ఈ సందర్భంగా తెలిపారు. ఇటీవల సీతారామ ప్రాజెక్టులోని మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను తుమ్మలచెరువుకు విడుదల చేయటం ఈ దిశగా మరో ముఖ్యమైన ముందు అడుగు వేయడం జరిగిందని తుమ్మల ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సమావేశంలో సీతారామ ఇరిగేషన్ కొత్తగూడెం చీఫ్ ఇంజనీర్ ఎస్ శ్రీనివాస్ రెడ్డి, హెచ్ ఇ ఎస్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ చైర్మన్ కేశవరాజు, ప్రసాదు అండ్ కంపెనీ చైర్మన్ సాయిబాబా రాజు, కావేరి కన్స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ సుమన్ రావు, ఎస్ కే ఆర్ కంపెనీ చెందిన సంకినేని కృష్ణారావు పాల్గొన్నారు.

# రథంగుట్ట ప్రకృతి కాంతులు



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25:**

మణుగూరు మండలంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన రథంగుట్ట జలపాతం జల హుయలు ఒలికిస్తూ ప్రకృతి ఒడిలోంచి జాలువారు తోంది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు గుట్ట పైనుంచి దాదాపు 30 అడుగుల ఎత్తు నుండి పాల నురగల వలే నీరు గలగల పారుతోంది. ప్రకృతి ఒడిలోంచి జాలువారుతున్న ఈ జలపాత దృశ్యాలు నయన మనోహరంగా తీర్చి దిద్దినట్లుగా ఉన్నాయి. దీంతో మణుగూరులోని రథంగుట్ట నూతన శోభను సంతరించుకుంది. గుట్టపై నుంచి పరవళ్లు తొక్కుతూ జాలువారుతున్న వర్షపు నీటి ప్రవాహాలు మంత్రముగ్ధులను చేసే



జలపాతాలుగా మారాయి. పచ్చని ప్రకృతి ఒడిలో నుంచి పర్వ తాల అంచుల గుండా వెండి తెరలా కిందకు దూకుతున్న నీటి ధారలు, వాటి సవ్వడులు చూపరుల కళ్లను కట్టిపడేస్తున్నాయి. దట్టమైన పచ్చదనం, తుంపరలతో కూడిన వర్షపు చినుకుల నడుమ రథంగుట్ట సరికొత్త ప్రకృతి కాంతులతో పరవశిస్తుండటంతో స్థానికులు, ప్రకృతి ప్రేమికులు ఈ అద్భుత దృశ్యాలను తిలకించేందుకు విశేషంగా ఆసక్తి చూపుతున్నారు.



## తాలిపేరుగా భారీగా వరద

**15 గేట్లు ఎత్తివేత**

**53,992 క్యూసెక్కుల నీటి విడుదల**

**చర్ల, సెప్టంబర్ 25, (ప్రభాతవార్త)**

గత మూడురోజుల చత్తీస్‌గఢ్ అటవి ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగి ప్రవస్తున్నాయి. తాలిపేరు మద్యతరహా ప్రాజెక్ట్ ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు తాలిపేరు చింతవాగు రోటెంతవాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ప్రాజెక్టు లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది.దీంతో ఇరగేషన్ అధికారులు ప్రాజెక్టు కు చెందిన 25 గేట్లకు గాను 10 గేట్లను పూర్తిగా మరో 5 గేట్లను రెండు అడుగుల మేరా ఎత్తి 53,వేల 992 క్యూసెక్కుల వరద నీటిని దిగువ నున్న గోదావరిలోకి విడుదల చేస్తున్నారు.వరద ఉధృతి మరింత పెరిగితే మరి కొన్ని గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తామని ఇరగేషన్ డిఈ తిరుపతి ఏఈ సంపత్ లు తెలిపారు.ప్రస్తుతం జలాశయంలోకి ఎంత నీరు వస్తుందో అంతే మొత్తాన్ని దిగువకు వదులుతున్నామని అన్నారు.ప్రస్తుతం జలాశయం నీటిమట్టం 74,00 మీటర్లుగా నమోదై ఉందని ప్రాజెక్టు కు చెందిన కుడి ఎడమ కాలువల ద్వారా పంటపొలాలకు నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు.

## నకిలీ సెజ్ తో రూ.5.68 కోట్ల జిఎస్టీ ఎగవే!

**పాల్వంచలో శ్రీ తిరుమల సర్వీసెస్‌పై సిజిఎస్టీ దాడులు..**

**యజమాని అరెస్ట్**

**రూ.30 కోట్ల పన్ను విధించదగిన సరఫరాల్లో అక్రమాలు గుర్తింపు..**

**నకిలీ 'లెటర్ ఆఫ్ అప్రూవల్'తో మోసం**

**14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి తరలింపు**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:**



నకిలీ స్పెషల్ ఎకనామిక్ జోన్ (సెజ్) ధ్రువపత్రంతో ప్రభుత్వానికి కోట్ల రూపాయల జిఎస్టీ నష్టం కలిగించిన వ్యవహారం పాల్వంచలో వెలుగుచూసింది. శ్రీ తిరుమల సర్వీసెస్ సంస్థను సెజ్ యూనిట్‌గా చూపిస్తూ నకిలీ పత్రాలతో జిఎస్టీ ప్రయోజనాలు పొందినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సంస్థ యజమాని దారా రవి కిశోర్‌ను రంగారెడ్డి సిజిఎస్టీ కమిషనరేట్ అధికారులు అరెస్ట్ చేశారు. గురువారం నిర్వహించిన తనిఖీల్లో ఈ వ్యవహారం బయటపడినట్లు అధికారులు వెల్లడించారు.

హైదరాబాద్ జోన్ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ అరుణ్‌కుమార్, రంగారెడ్డి సిజిఎస్టీ కమిషనర్ అజాజుద్దీన్ మార్గదర్శకత్వంలో అధికారులు పాల్వంచలోని శ్రీ తిరుమల సర్వీసెస్ ప్రధాన కార్యాలయంతో పాటు సంస్థ యజమాని నివాసంలో తనిఖీలు నిర్వహించారు. దర్యాప్తులో విశాఖపట్నం స్పెషల్ ఎకనామిక్ జోన్ (వీ సెజ్) డెవలప్‌మెంట్ కమిషనర్ జారీ చేసినట్లుగా చూపించిన 'లెటర్ ఆఫ్ అప్రూవల్' నకిలీదిగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. నకిలీ పత్రాల ఆధారంగా సంస్థకు సెజ్ హోదా ఉన్నట్లు చూపించి, జీరో రేటెడ్ సరఫరాల పేరుతో పన్ను చెల్లించకుండా సుమారు రూ.30 కోట్ల విలువైన వస్తువులను కొనుగోలు చేసినట్లు దర్యాప్తులో గుర్తించినట్లు సిజిఎస్టీ అధికారులు తెలిపారు. ఈ లావాదేవీల ద్వారా సుమారు రూ.5.60 కోట్లకు పైగా జిఎస్టీ ఎగవేత జరిగినట్లు లెక్కించినట్లు పేర్కొన్నారు.

### నకిలీ పత్రాలు.. కోట్లలో పన్ను ఎగవేత

సిజిఎస్టీ చట్టం–2017లోని సెక్షన్ 69 కింద దారా రవి కిశోర్‌ను సెప్టెంబర్ 24న అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. కోర్టు ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. నకిలీ పత్రాలు, తప్పుడు వివరాలతో జిఎస్టీ ప్రయోజనాలను దుర్వినియోగం చేయడం, పన్ను ఎగవేతకు పాల్పడటం వంటి వ్యవహారాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సిజిఎస్టీ ఉన్నతాధికారులు తెలిపారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడినట్లు తేలితే చట్టప్రకారం కఠిన చర్యలతో పాటు అవసరమైన చోట ప్రాసిక్యూషన్ కూడా చేపడతామని స్పష్టం చేశారు.

# టీ టైం..టైమ్ పాస్ అడ్డాలుగా మారుతున్న టీ దుకాణాలు

**ఒక కప్పు టీ..గంటల తరబడి ముచ్చట్లు..**

**మొబైల్‌లో కాలక్షేపం..!**

**టీ తాగడం తప్పు కాదు..**

**సమయాన్ని వృథా చేయొద్దంటున్న పెద్దలు.**

ఏన్కూరు,సెప్టెంబర్ 25, ప్రభాతవార్త: ఒకప్పుడు అలసట తీర్చుకునేందుకు..స్నేహితులతో కాసేపు సరదాగా గడిపేందుకుఖిఖి టీఖిఖి దుకాణాలకు వెళ్లేవారు.ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో టీ దుకాణాలు కొందరికి కాలక్షేప కేంద్రాలుగా మారుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవు తున్నాయి.ఖిఖిఒక కప్పుటీ ఖిఖితాగేందుకు వచ్చిన వారు గంటల తరబడి అక్కడే కూర్చొని మొబైల్ ఫోన్లు చూస్తూ..ము చ్చట్లతో సమయాన్ని గడుపుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి అని స్థానికులు చెబుతున్నారు.చాయ్ దుకాణాల లో ఎక్కువ సేపు కూర్చుని సమయాన్ని వృధా చేసుకుంటున్నారనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి..టీ కంటే కాలక్షేపమే ఎక్కువ..ఇటీవల వివిధ పేర్లతో కొత్తగా ఏర్పాటవుతున్న చాయ్ దుకాణాలకు యువతతోపాటు పలువురు నిత్యం వస్తున్నా రు.టీ తాగడం పూర్తయిన తర్వాత కూడా అక్కడే గంటల తరబడి కూర్చొని సామాజిక మాధ్యమాల్లో విహరించడ ము..అనవసర చర్చల్లో నిమగ్నం కావడం..స్నేహితులతో సరదా




ముచ్చట్లలో సమయాన్ని గడపడం పరిపాటిగా మారుతోందని స్థానికులు చెబుతున్నారు.దీంతో టీ తాగడానికి కేటాయించిన సమయం కాస్త గంటల తరబడి కా లక్షేపంగా మారుతుందని అంటున్నారు. విలువైన సమయం వృథా.. ముఖ్యంగా విద్యార్థులు..యువత..నిరుద్యోగులు తమ విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకోవాల్సి న అవ సరం ఉందని పెద్దలు సూచిస్తున్నారు.గంటల తరబడి టీ దుకాణాలలో కూర్చోవడం..మొబైల్ ఫోన్ లో కాలక్షేపం చేయడం కంటే..చదువు..నైపుణ్యాభివృద్ధి..ఉద్యోగ ప్రయత్నాలు..పోటీ పరీక్షలకు సిద్ధమవడం..వ్యాయామం వం టి కార్యక్రమాలకు సమయాన్ని కేటాయిస్తే భవిష్యత్తుకు ఉపయోగకరంగా ఉంటుందని విద్యావేత్తలు చెబుతున్నా రు.గంటల తరబడి మొబైల్ వినియోగం..అనవసర ముచ్చట్లకు అలవాటు పడటం వల్ల లక్ష్యాలపై ఏకాగ్రత తగ్గే అ వకాశం ఉందని విద్యావేత్తలు పేర్కొంటున్నారు.సమయం తిరిగి రాదు..టీ తాగడం..స్నేహితులతో కాసేపు సరదాగా గడపడం తప్పేమీ కాదని..అయితే దానికి పరిమిత సమయాన్ని మా త్రమే కేటాయించాలని పెద్దలు సూచిస్తున్నారు.ముఖ్యంగా యువత తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రతి నిమిషాన్ని విలువైనదిగా భావించాలని చెబుతున్నారు.కుటుంబంతో సమయం గడపడం..పుస్తక పఠనం..కొత్త నై పుణ్యాలు నేర్చుకోవడం..ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం వంటి నిర్మాణాత్మక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచి స్తున్నారు.కాలక్షేపానికి కేటాయించే సమయం తగ్గించి..లక్ష్య సాధనకు వినియోగిస్తేనే యువత భవిష్యత్తు బంగా రు బాటలో సాగుతుందని విద్యావేత్తలు పేర్కొంటున్నారు.గడిచిన సమయం తిరిగి రాదని..ప్రతి నిమిషాన్నిసద్విని యోగం చేసుకుంటేనే లక్ష్యాలను చేరుకోవచ్చని విద్యావేత్తలు సూచిస్తున్నారు.

# వ్యాపార వర్గాల కే టిఆర్ఎస్ పెత్తనం

వైరా ప్రభాతవార్త

వైరా మండలంలో నేడు పార్టీ బాధ్యతలను ప్రముఖ వ్యాపారవేత్త వేత్తకు కట్టబెట్టి బలహీన వర్గాల వారిని పక్కన పెట్టడంతో పార్టీ వర్గాలకు అవరోధంగా ఉంది ఆ పార్టీ అగ్ర నాయకుడు అన్ని కమిటీలను రద్దు చేయడంతో మున్సిపాలిటీ ఎన్నికల్లో చైర్మన్ పదవి ఆశించి ప్రయత్నం చేసిన ఒక వ్యాపార దిగ్గజం ఆయనకు అప్పటినుండి టిఆర్ఎస్ పెత్తనం అప్పజెప్పడంతో అందరి లోనూ అనాసక్తుత ఏర్పడింది పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు అన్ని వర్గాలను కలవకపోతే మనస్తత్వం అతనికి లేకపోవడంతో కార్యకర్తలు పునరాల లోషన్లో పడ్డారు పార్టీ ప్రతిష్టాత్మక కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను అరికట్టేందుకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారం రోజులు పాటు నిరసన కార్యక్రమాలు ఏర్పాటు చేసిన విషయం విదితమే నాటి నుండి ఒక వర్గం ప్రత్యేకంగా మదన్లాల్ మాజీ శాసనసభ్యుడు మరణంతో వారిని వారి వర్గాన్ని పక్కనపెట్టి తన అన్వాయిలతో పార్టీపై పెత్తనం చాలా ఇస్తున్నారు ఇటీవల కాలంలో పార్టీ పెద్ద నాయకుడు మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ వైరా నియోజకవర్గంలో పార్టీ ప్రతిష్టను ఇనుమడింప చేయించేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు వైరా పట్టణము గ్రామీణ మండలం లోని కార్యకర్తలను కలుపుకొని వర్గాలకు అతీతంగా పనిచేయాలని ఆదేశించిన సదర్ నాయకుడు ఆయన మాటను కూడా తేడా దేవుని పెట్టి ఎవరేం చెప్పినా నాకేంటి అని ధృక్పథంతో ముందు కొనసాగుతున్నారు పార్టీ మున్సిపల్ ఫోర్ లో అన్ని వర్గాలు కలిపి ఐక్యంగా ముందుకు సాగితే ఐదుగురు కౌన్సిలర్లు గెలవడం జరిగింది. వారిని కూడా కలుపుకొని పోకుండా ఒంటెద్దు పోకడ పోవడంతో కార్యకర్తల్లో నైర్యస్యం చోటుచేసుకుంది కాంగ్రెస్ వర్గంతో అంటగాగే కొంతమంది నాయకులను తన వర్గంగా చెప్పుకుంటూ ముందుకు సాగడం కార్యకర్తలకు మింగుడు పడటం లేదు ఈ విషయమై ఆయనతో సమావేశమైన ఆయన పనితీరులో ఎలాంటి మార్పు లేకపోవడం సోషనీయం ఇప్పటికైనా పార్టీ అధిష్టానం దృష్టి సారించి పార్టీ వర్గాలను కలుపుకొని పోతే పార్టీ ప్రతిష్ట మరింతగా ఇనుమడింప చేయడం జరుగుతుందని లేకుంటే పార్టీ ప్రతిష్ట దిగజారే ప్రమాదం పొంచి ఉంది కేసీఆర్ అభిమానులు దండిగా ఉన్న మండలంలో ఇలాంటి పోకడలను కార్యకర్తలు పార్టీ అభిమానులు ఘాటుగానే నాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు ప్రశ్నిస్తే మీ ఇష్టం వాళ్ళకి చెప్పండి అని మాకు అధినాయకుడు చెప్పిందే చేస్తాము మిమ్ములను కలుపుకుని పోయే ప్రసక్తే లేదని చెప్పడం విడ్డూరం ఇప్పటికైనా పార్టీ అధిష్ఠానం ఇలాంటి చర్యలకు అవకాశం ఇవ్వకుండా ముందుకు జాగాలని పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అందరూ కృషిచేసేలా చర్యలు తీసుకోవాలని కార్యకర్తలు అభిమానులు కోరుతున్నారు

# వైరా సొసైటీలో అగ్రవర్ణాలకే పెద్ద పీట

వైరా ప్రభాతవార్త

వైరా విశాల పరపతి సహకార సంఘం ఏర్పాట నాట్ నుంచి ఇప్పటి



వరకు కమ్మ కులానికి చెందిన 12 మంది చైర్మన్లా ఎన్నుకోబడ్డారు గత పాలకవర్గం మాత్రమే గౌడ కులానికి చెందిన బుర్ర రాజశేఖర్ ను పాలకవర్గ చైర్మన్గా ఎన్నుకోవడం జరిగింది పాలకవర్గం ఏర్పాటు నుంచి మొదటి అధ్యక్షులుగా కొండబోలా వెంకయ్య చౌదరి రెండవ అధ్యక్షుడిగా ఉప్పలపాటి కృష్ణమూర్తి మూడో అధ్యక్షుడిగా కోదూరు లోకేశ్వరరావు నాలుగవ అధ్యక్షుడుగా చెత్త నిప్పు నరసయ్య ఐదవ అధ్యక్షుడుగా నల్లమల పుల్లయ్య ఆరో అధ్యక్షుడిగా ఉప్పలపాటి ప్రభాకర్ రావు ఏడవ అధ్యక్షుడిగా గోరంట్ల బిక్షమయ్య ఎనిమిదో అధ్యక్షుడిగా బోడపూడి వెంకటేశ్వరరావు తొమ్మిదో అధ్యక్షులుగా మందడపు మధుసూదన్ రావు పదవ అధ్యక్షునిగా తాళ్లూరి సత్యప్రసాద్ ఆయన మరణానంతరం ఆయన కుమారుడు తాళ్లూరి హరికృష్ణ కోనార్ తర్వాత అధ్యక్షులుగా తత రంగారావు వీరందరూ కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారే గత పాలకవర్గం ఒక్కటే గౌడ కులానికి చెందిన బుర్ర రాజశేఖర్ విశాల పరపతి సంఘ పరిధిలో గతంలో లక్ష్మీపురం ముసలిమడుగు సోమవారం తాటిపూడి కొస్తాలా వైరా బ్రాహ్మణపల్లి గ్రామాలను కలిపి విశాల సహకార సంఘ పరిధిలో ఉండేవి గత టిఆర్ఎస్ ప్రభుత్వం పాలనా బాధ్యతలు సౌకర్యార్థం మండలంలోని మండలంలోని రెబ్బవరం గొల్లపూడి పాలడుగు అష్టగుర్తి గొల్లెం పాడు వల్లపురం గన్నవరం ఖానాపురం కొండ కోడిమా గ్రామాలను ఈ శాఖ ఈ సహకార సంఘంలో కలిపి పెద్ద సంఘంగా ఏర్పాటు చేయడమైనది కాలానుగుణం మార్పులలో కాంగ్రెస్ ప్రభుత్వం సహకార సంఘాలకు ఎన్నికలు జరపకుండా నామినేటెడ్ చైర్మన్ ను నియమించేందుకు తతాలాడుతుంది కోట్లాది రూపాయల ధర్నాలు కలిగిన ఈ సహకార సంఘానికి గట్టి పోటీ ఎదురైంది అయితే ఇప్పటివరకు దళిత వర్గాలకు ఈ సహకార సంఘ బాధ్యతలు చేపట్టే అవకాశం లేదు ఇప్పటికైనా దళిత పక్షపాతి అనుకునే కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు అవకాశం ఇస్తే ప్రభుత్వ పనితీరు అనుకున్న విధంగా దళితులకు న్యాయం చేకూర్చుంది ఇప్పటికైనా ఇలాంటి పెద్ద సహకార సంఘానికి బాధ్యతలు నిర్వహించే అవకాశం దళితులకు అందేలా ప్రభుత్వం ఆలోచిస్తుందని దళిత సంఘాలు కోరుతున్నారు రాజకీయాల్లో ఏనాడూ ఈ సంఘానికి దళిత పాలకవర్గం లేకపోవడంతో దళితులు కాంగ్రెస్ ప్రభుత్వం పై గంపెడు ఆశలు పెట్టుకుంటున్నారు ఏది ఏమైనా కోట్లది రూపాయలు టర్నోవర్ కలిగి ఉన్న వైరా విశాల సహకార సంఘం పాలకవర్గానికి దళిత వర్గానికి చెందిన నాయకుడిని ఎంపిక చేస్తే సమతుల్యత పాటించినట్లు అవుతుందని మేధావులు చర్చించుకుంటున్నారు 1958లో ఏర్పాటు అయిన ఈ సంఘానికి 14 కోట్ల టర్నవర్ తో 3200 మంది సభ్యులతో అతిపెద్ద సొసైటీగా రూపొందిన ఈ సంఘానికి గట్టిపట్టున దళిత నాయకుని నియమిస్తే ప్రభుత్వానికి ఇటు సంఘానికి పెద్ద పేట చేసిన వారు అవుతారు

## గిరిజన రైతులకు సేంద్రియ ఎరువులు పై మెలకువలు

ఆళ్లపల్లి 25 సెప్టెంబర్ ప్రభాతవార్త:

రాయపాడు గ్రామంలో ఆదివాసి రైతులకు పంటలు పండించడం కోసం సేంద్రియ ఎరువుల తయారీపై ఐటిడిఏ డిడిఎం హరికృష్ణ ఏడిఏ తాతారావు శుక్రవారం రైతులకు అవగాహన శిక్షణ చేపట్టారు. రైతులు రసానిక ఎరువులు పై ఆధారపడకుండా పకృతి లో వ్యవసాయం పండేటట్టు రైతులు అటువైపు పయనించాలని ప్రకృతిలో పండించే వ్యవసాయంపై సేంద్రియ ఎరువులు వాడకంతో భూసారం మెరుగు పడుతుందని సేంద్రియ ఎరువుల వలన మన ఆరోగ్యాలకు కూడా ఎటువంటి ఇబ్బందులు ఎదురవ మని ఇప్పుడున్న పరిస్థితుల్లో రసానిక ఎరువులు వాడటంతో అనేక రోగాలు ఏర్పడుతున్నాయని అది మనకు అర్థమవుతుతూనే ఉందని రైతులు సొంతగా వర్మి కంపోస్ట్ తయారు చేసుకునేలా శిక్షణ ఇచ్చామని, ఈ వర్మి కంపోస్ట్ షెడ్ల కోసం వానపాములను కూడా పంపిణీ చేశామని సేంద్రియ ఎరువుల వలన పంటల దిగుమతి కూడా ఎక్కువగా వస్తుందని, శిక్షణ తీసుకున్న రైతులకు యూనిఫామ్ కూడా అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కుమార్ రాజా సర్పంచ్ చిన్న పాపయ్య మాజీ ఎక్స్ ఎం పి పి పెండగట్ల పాపారావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిభావం, ఐక్యతకు ప్రతీక గణనాథుడి శోభాయాత్ర

**భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనం ఉత్సవాలు**

**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

కొత్తగూడెం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: భక్తిభావం, సమాజంలో ఐక్యతను పెంపొందించడానికి వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా జరిగే గణనాథుడి శోభాయాత్ర గొప్ప ప్రతీక అని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. గణనాథుడి నిమజ్జన శోభాయాత్రను పురస్కరించుకుని పట్టణంలోని ప్రకాశం స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత స్వామివారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తుల జయజయధ్వానాల నడుమ గణనాథుల శోభాయాత్రను ఎమ్మెల్యే కూనంనేని లాంఛనంగా ప్రారంభించారు. ఆ తర్వాత త్రీటౌన్ సెంటర్లో ఏర్పాటు చేసిన స్వాగత వేదిక వద్దకు చేరుకుని, వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం గోదావరి తీరానికి తరలివెళ్తున్న విగ్రహాలకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా ప్రజలంతా ఒక్కచోట చేరి ఐక్యంగా జరుపుకునే ఇలాంటి ఉత్సవాలు సామరస్యానికి నిదర్శనమన్నారు. మన సాంప్రదాయాలు, సంస్కృతిని కాపాడుకుంటూ రాబోయే తరాలకు అందించాల్సిన గురుతర బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎంతో భక్తిశ్రద్ధలతో కొలిచిన విఘ్నేశ్వరుడి కృపాకటాక్షాలతో నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షి ంచారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు, ప్రజలు సంయమనం పాటిస్తూ శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ లలిత కుమారి, కాంగ్రెస్ నాయకులు కంచర్ల చంద్రశేఖర్, నాగ సీతారాములు, లక్ష్మీ ప్రసన్న, కోనేరు చిన్ని, లక్ష్మణరావు, యెర్ర కామేష్, దేవాదాయ శాఖ కార్యదర్శి రజని తదితరులు పాల్గొన్నారు.

# జాగ్రత్తగా నిమజ్జనానికి వెళ్లాలి

**నిమజ్జన వేళ ఉత్సాహంతో పాటు భద్రతకూ ప్రాధాన్యం ఇవ్వాలి**

**వనమా వెంకటేశ్వరరావు**

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*

గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుని నిమజ్జనానికి తరలివెళ్లే ప్రతి ఒక్కరూ అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని బీఆర్ఎస్ మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచించారు. కొత్తగూడెం పట్టణంలోని సూపర్ బజార్ సెంటర్లో విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేదికపై ఆయన మాట్లాడారు.

గణనాథుడి నిమజ్జనం కోసం గోదావరి ఒడ్డుకు తరలివెళ్లే మండపాల కమిటీ సభ్యులు, భక్తులు క్షేమంగా వెళ్లి, నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా పూర్తి చేసుకుని తిరిగి రావాలని ఆకాంక్షి ంచారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని అన్నారు.

నిమజ్జన వేళ ఉత్సాహంతో పాటు భద్రతకు కూడా అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి ఒక్కరి కోసం ఇంటి వద్ద కుటుంబ సభ్యులు ఎదురుచూస్తుంటారని, ఈ విషయాన్ని గుర్తుంచుకుని ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. ముఖ్యంగా డ్రైవర్లు, యువత మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేంద్రరావు, ఆంధ్రప్రభ లక్ష్మణ్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఎర్ర కామేష్, వందనపు సూర్యప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు. కావాలంటే దీనిని ఆదాబ్ ఫ్రంట్‌పేజ్ స్టైల్లో మరింత ఘాటైన హెడ్డింగ్‌తో కూడా మార్చి ఇస్తాను.



గిరిజన రైతులకు సేంద్రియ ఎరువులు పై మెళకువలు ఐ టి డి ఏ ఆళ్లపల్లి 25 సెప్టెంబర్ ప్రభాతవార్త:భద్రాచలం అగ్రికల్చర్ సిల్క్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంయుక్త భాగంలో మండల కేంద్రంలో రాయపాడు గ్రామంలో ఆదివాసి రైతులకు పంటలు పండించడం కోసం సేంద్రియ ఎరువుల తయారీపై ఐటీడీఏ డిడిఎం హరికృష్ణ ఏడిఏ తాతారావు శుక్రవారం రైతులకు అవగాహన శిక్షణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు రసానిక ఎరువులు పై ఆధారపడకుండా ప్రకృతి లో వ్యవసాయం పండేటట్టు రైతులు అటువైపు పయనించాలని ప్రకృతిలో పండించే వ్యవసాయంపై సేంద్రియ ఎరువులు వాడకంతో భూసారం మెరుగుపడుతుందని సేంద్రియ ఎరువుల వలన మన ఆరోగ్యాలకు కూడా ఎటువంటి ఇబ్బందులు ఎదురవమని ఇప్పుడున్న పరిస్థితుల్లో రసానిక ఎరువులు వాడకంతో అనేక రోగాలు ఏర్పడుతున్నాయని అది మనకు అర్థమవుతూనే ఉందని రైతులు సొంతగా వర్మీ కంపోస్ట్ తయారు చేసుకునేలా శిక్షణ ఇవ్వడం జరిగిందని ఈ వర్మి కంపోస్ట్ షెడ్ల కోసం వానపాములను కూడా పంపిణీ చేశామని సేంద్రియ ఎరువులు వలన పంటల దిగుమతి కూడా ఎక్కువగా వస్తుందని సేంద్రియ ఎరువులపై శిక్షణ తీసుకున్నటువంటి రైతులకు యూనిఫామ్ కూడా అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కుమార్ రాజా సర్పంచ్ చిన్న పాపయ్య మాజీ ఎక్స్ ఎం పి పి పెండగట్ల పాపారావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని హరిణి హత్య కేసు నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

**ప్రధాన రహదారిపై కొవ్వొత్తుల ర్యాలీ**

*జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25:*

మండల పరిధిలోని వెంగన్నపాలెం గ్రామానికి చెందిన నర్సింగ్ విద్యార్థిని ఇంద్రవల్లి హరిణి మరణం ముమ్మాటికి హత్యే అని, తక్షణమే నిందితులను




అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై శుక్రవారం రాత్రి పలు పార్టీల నాయకులు, కుటుంబ సభ్యులు, బంధువులు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాస నరేష్ మాట్లాడుతూ నర్సింగ్ విద్యార్థిని అనుమానాస్పదంగా తన ఇంట్లోనే మృతి చెందడం విషాదకర సంఘటన అని అన్నారు. హత్య జరిగి రెండు రోజులు గడుస్తున్నా నిందితులను పట్టుకోవడంలో పోలీసులు జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థిని హరిణి మృతి కేసులో నిందితులను తక్షణమే అరెస్టు చేసి, కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ సెంటర్లో హరిణి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కొవ్వొత్తుల ర్యాలీలో యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తల్వార్‌తో హల్‌చల్.. నలుగురు రిమాండ్

**గణేష్ నిమజ్జన ఊరేగింపులో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన ఘటన**

**శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు: డీఎస్పీ ఆదినారాయణ**

*కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*

గణేష్ నిమజ్జన ఊరేగింపులో తల్వార్ ప్రదర్శిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగించేలా, భయభ్రాంతులకు గురిచేసేలా ప్రవర్తించిన నలుగురిని కొత్తగూడెం టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన ఈ నెల 23న రాత్రి గరీబ్‌పేటలో చోటుచేసుకుంది. రాత్రి సుమారు 11.30 గంటల సమయంలో గణేష్ నిమజ్జన ఊరేగింపు జరుగుతుండగా.. గరీబ్‌పేటకు చెందిన చిత్తరి లింగాప్రసాద్ చేతిలో తల్వార్‌తో జన సమూహంలో తిరుగుతూ హల్‌చల్ చేసినట్లు పోలీసులకు సమాచారం అందింది. అతనితో పాటు పల్లె సతీష్, గోగుల నవీన్, నందతండాకు చెందిన భూక్య గణేష్ కూడా ఊరేగింపులో పాల్గొని ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినట్లు పోలీసులు గుర్తించారు.

సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకోగా.. పోలీసులను గమనించిన నలుగురు అక్కడి నుంచి పరారైనట్లు తెలిపారు. ఈ




ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వీడియో, ఇతర ఆధారాల ఆధారంగా ఘటనకు సంబంధించిన వాస్తవాలను నిర్ధారించిన అనంతరం నలుగురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ మాట్లాడుతూ.. గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పండుగల సమయంలో మారణాయుధాలను ప్రదర్శించడం, ప్రజలకు ఇబ్బంది కలిగించడం, భయభ్రాంతులకు గురిచేయడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడటం వంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎమ్మెల్యే జారె పర్యటన ..

**ప్రత్యామ్నాయ రహదారి పనుల పరిశీలన..**

**త్వరగా పూర్తి చేయాలని ఆదేశం**

*ములకలపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*

ములకలపల్లి సమీపంలో బ్రిడ్జి కూలిపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బందుల పరిష్కారానికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చర్యలు చేపట్టారు. శుక్రవారం మండలంలో పర్యటించిన ఆయన కంపగూడెం



క్రాస్‌రోడ్ నుంచి ములకలపల్లికి ఏర్పాటు చేస్తున్న ప్రత్యామ్నాయ రహదారి పనులను పరిశీలించారు. పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలోని పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నసంతర్పణ కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు. సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన చెక్కును లబ్ధిదారు రసక అయిత లలితకు ఆమె స్వగృహంలో అందజేశారు. రాజుపేటలో అనారోగ్యంతో బాధపడుతున్న జర్పుల రాములమ్మను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సాయం అందేలా తనవంతు సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతు హక్కుల కోసం ఏఐకేఎస్ పోరుబాట ..

**మద్దతు ధర ఎరువులు సాగునీరు అందించాలి**

*ములకలపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*



రైతాంగ హక్కుల పరిరక్షణ, వ్యవసాయ సమస్యల పరిష్కారం కోసం ఏఐకేఎస్ నిరంతరం పోరాడుతోందని అన్నవరపు సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ములకలపల్లి మండల కేంద్రంలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. నవంబర్ 15 నుంచి 18 వరకు నల్లగొండలో ఏఐకేఎస్ జాతీయ మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వామినాథన్ సిఫార్సుల మేరకు పంటలకు మద్దతు ధర కల్పించాలని, నకిలీ పామాయిల్ మొక్కలను అరికట్టి నాణ్యమైన మొక్కలను రైతులకు అందించాలని కోరారు. పామాయిల్ గెలలకు గిట్టుబాటు ధరతో పాటు పత్తికి మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహ కార్యదర్శి కొక్కెరపాటి పుల్లయ్య మాట్లాడుతూ ఎరువుల బుకింగ్ యాప్‌ను రద్దు చేసి రైతులకు యూరియా, ఎరువులు సక్రమంగా అందించాలని కోరారు. వర్షాలతో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించాలని, సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణం పూర్తి చేసి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు యలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ నల్లగొండలో జరిగే ఏఐకేఎస్ జాతీయ మహాసభలను రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన వెంకటేశ్వర్లు, దొడ్డ లక్ష్మీనారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు, ఊకంటి రవికుమార్, గోపగాని లక్ష్మీనరసయ్య, భూక్యా శ్రీదేవి, రైతులు కరుటూరి కృష్ణ, దేవస్వామి, హరి, శ్రీనివాసరావుతో పాటు గిరిజన, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూనియర్ కెమిస్టుల డిప్యూటేషన్లు నిలిపివేయాలి

**క్వాలిటీ మేనేజ్‌మెంట్‌పై కక్షసాధింపు చర్యలు మానుకోవాలి..**

**లేకుంటే ఆందోళన: బీఎంఎస్**

*రుద్రంపూర్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*

సింగరేణి వ్యాప్తంగా సుమారు 16 మంది జూనియర్ కెమిస్టులను ఇతర విభాగాలకు డిప్యూటేషన్లపై పంపడంపై బీఎంఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. సరైన కారణాలు, సముచిత విధానాలు పాటించకుండా డిప్యూటేషన్లు చేపట్టడం వల్ల క్వాలిటీ మేనేజ్‌మెంట్ విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగులపై అదనపు పనిభారం పడుతోందని పేర్కొంది. డిప్యూటేషన్లను వెంటనే నిలిపివేసి, పారదర్శక విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేసింది. డిప్యూటేషన్ల కారణంగా ఉద్యోగుల కుటుంబ పరిస్థితులు, పిల్లల చదువులు ప్రభావితమవుతున్నాయని, మహిళా ఉద్యోగుల ఇబ్బందులను కూడా పరిగణనలోకి తీసుకోవడం లేదని బీఎంఎస్ నాయకులు పేర్కొన్నారు. ఒక విభాగం నుంచి మరో విభాగానికి వచ్చిన ఉద్యోగులకు కనీసం నెల రోజుల వ్యవధి కూడా ఇవ్వకుండానే తిరిగి డిప్యూటేషన్లు ఇవ్వడం సరికాదన్నారు. ఉద్యోగులందరికీ సమాన నిబంధనలు, ఎంప్లిఎస్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. జూనియర్ కెమిస్టుల డిప్యూటేషన్లపై



పునఃసమీక్ష చేయాలని, ఉద్యోగులందరికీ సమానమైన, పారదర్శక విధానం అమలు చేయాలని కోరారు. డిప్యూటేషన్లు వెంటనే నిలిపివేయకపోతే కార్మికుల పక్షాన బీఎంఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని ఎస్సీ ఎంకేఎస్ (బీఎంఎస్) కొత్తగూడెం ఏరియా ఏరియా వైస్ ప్రెసిడెంట్ మొగిలిపాక రవి, కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ బానోత్ రాంసింగ్ హెచ్చరించారు.